Vist us @ www.sooryasena.com

RNI.No.: TELTEL/2023/85598

# సూర్యసేన

మా అక్షరం ప్రజల మార్పు కోసం

తెలుగు దిన పత్రిక

Published from: Nalgonda - Hyderabad - Warangal - Khammam - Karimnagar - Mahabubnagar - Vijayawada - Guntur - Kurnool

గురువారం THURSDAY || 16.04.2026 || నల్గొండ NALGONDA || సంపుటి (Volume): 3 సంచిక (Issue) : 216 || పేజీలు (Pages) : 8 వెల (Rs.) : 2/- || ఎడిటర్: పాల్వాయి జానయ్య Editor: Palvai Janaiah




## నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

### మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై చర్చ
### ప్రభుత్వ తీరుపై విపక్షాల అసహనం
### వాడీవేడీగా సాగనున్న సమావేశాలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్, 15 (సూర్యసేన ప్రతినిధి):** పార్లమెంట్ మరో చారిత్రక నిర్ణయానికి వేదిక కాబోతున్నది. మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లు ఆమోదం కోసం ఉభయ సభలు గురువారం నుంచి మూడ్రోజులు సమావేశం కాబోతున్నాయి. మహిళా బిల్లును ఇప్పటికే ఆమోదంచారు. 2026 జనాభా లెక్కల మేరకు సీట్లు కేటాయిస్తామని ప్రకటించారు. అయితే ఇప్పుడు 2011 జనాభా లెక్కల మేరకే దీనిని మోదించే అవకాశం కనిపిస్తోంది. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభలు వాడీవేడిగా సాగే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న బిల్లు స్వరూపాన్ని విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. అందువల్ల నేటి నుంచి సాగే సమావేశాలపై ఉత్కంఠత కొరసాగుతోంది. ఉభయ సభల్లోనూ బిల్లుల ఆవశ్యకతపై ప్రధాని మోడీ మాట్లాడుతారు. ఇప్పటికే కాంగ్రెస్ తన వ్యూహం ఖరారు చేసుకుంది. తృణమూల్ సహా అనేక పార్టీలు అధికార బిజెపి తీరును తప్పుపడుతున్నాయి. ఇకపోతే దేశంలో అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన కోసం ఇప్పటివరకూ నాలుగు డీలిమిటేషన్ కమిషన్లు పని చేశాయి. ఇప్పుడు ఐదోది ఏర్పాటవుతోంది. ఇందులో రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే వారి సంఖ్యను 815గా, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 35గా పేర్కొంది. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 81ని సవరించాలని నిర్ణయించింది. దీని ప్రకారం దేశంలో లోక్‌సభ స్థానాలు 54.54శాతం మేర పెరిగే అవకాశముంది. ఇప్పటి వరకూ ఆర్టికల్ 81(1) కింద రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే గరిష్ఠ లోక్‌సభ సభ్యుల సంఖ్య 530, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఎన్నికయ్యే వారి గరిష్ఠ సంఖ్య 20గా ఉన్నాయి. అయితే ప్రస్తుతం 543 లోక్‌సభ స్థానాలకే ఎన్నికలు జరుగుతున్నాయి. మహిళా రిజర్వేషన్లను 2029 నుంచి అమలు చేయడానికి వీలుగా 131వ రాజ్యాంగ సవరణ బిల్లు–2026ను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తోంది.

## ఈనెల 20న సిఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరం పర్యటన



**హైదరాబాద్, ఏప్రిల్, 15 (సూర్యసేన ప్రతినిధి):** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 20న కాళేశ్వరంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించనున్నారు. అనంతరం సరస్వతి నది అంత్య పుష్కరాల ఏర్పాట్లపై సిఎం సమీక్షించనున్నారు. ఆ తర్వాత బహిరంగ సభలో సిఎం పాల్గొంటారు. సిఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై మంత్రి శ్రీధర్‌బాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు.

## వికారాబాద్‌లో కవిత ధర్నా, అరెస్ట్



**హైదరాబాద్, ఏప్రిల్, 15 (సూర్యసేన ప్రతినిధి):** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో రై తులు నిత్యం బాధపడుతున్నారని జా గృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. బు ధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో భూములు కోల్పోతున్న రైతులు, ధర్మ సమాజ్ పార్టీ అధినేత విశారదన్ మహారాజ్‌తో కలిసి ఎన్టీఆర్ చౌరస్తాలో మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ఈ నెల 25న రాష్ట్రంలో మరో ప్రాంతీయ పార్టీ రాబోతుందని చెప్పారు. తాను ప్రకటించే పా ర్టీ రైతుల పక్షాన నిలుస్తోందని స్పష్టంచేశారు. కవిత కలెక్టర్ దీపక్ తివారితో ఫోన్‌లో మాట్లాడారు. ఆర్డీఓను పం పించి సమస్యను పరిష్కరిస్తానని కలెక్టర్ వివరణ ఇచ్చారు. ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణకు నోటీసులు జారీచేసిన నేపథ్యంలో రైతులు గత కొన్ని రోజుల నుంచి ధర్నాకు దిగారు. వారికి మద్దతుగా జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బాధిత రైతులతో కలిసి బుధవారం వికారాబాద్ ఆర్డీఓ కార్యాయ లం ముందు ధర్నా నిర్వహించేందుకు ప్రయత్నించారు. అక్కడ ధర్నా చేసేందుకు పోలీసులు అనుమతించకపోవడంతో కవిత, రైతులతో ధర్నాకు దిగారు. రైతులకు, పోలీసులకు మధ్య జరిగిన తోపులాట ఉ ధృతంగా మారింది. ప్రధాన రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. అనంతరం కవితను అరెస్ట్ చేసి ధారూర్ మీదుగా బంట్వారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## 56% బిసిలు...

**హైదరాబాద్, ఏప్రిల్, 15 (సూర్యసేన ప్రతినిధి):** సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నివేదికను రాష్ట్ర ప్రభుత్వం బుధవారం సాయంత్రం విడుదల చేసింది. ఈ నివేదిక వివరాలను ప్రజలకు అందుబాటులో (పబ్లిక్ డొమేన్‌లో) ఉంచుతున్నట్లు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుతో కలిసి మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఎంఎల్‌సి , పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్వే నివేదికను మీడియాకు విడుదల చేశారు. ఇప్పటికే ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చిండంతో పాటు బిసిలకు 42 శాతం రిజర్యేషన్లు కల్పించాలని సర్వే అధారంగా సుప్రీంకోర్టు వరకు రాష్ట్ర ప్రభుత్వం పోరాటం చేసిందని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆదరా బాదరాగా సర్వేను వెల్లడించడానికి కారణమేమిటని మీడియా ప్రశ్నించినపుడు ఆయన సమాధానాన్ని దాట వేశారు. సర్వే నివేదికలోని ముఖ్యాంశాలలో రాష్ట్రంలో మూడున్నర కోట్ల జనాభాలో బిసిలు 56.36 శాతం, ఎస్‌సిలు 17.42 శాతం, ఎస్‌టిలు 10.43 శాతం, ఓసీలు 15.79 శాతం ఉన్నారని మంత్రి వెల్లడించారు. అలాగే ఈ సర్వే నివేదికలో తమ వివరాలను వెల్లడించడానికి నిరాకరించిన వారు 4 శాతం కాగా వీరి జనాభా 14 లక్షల మందిగా ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో 3 కోట్ల 55 లక్షల 50వేల 759 జనాభా కలిగి ఉన్నారని తెలిపారు. ఒక కోటి 12 లక్షల 36 వేల 849 కుటుంబాలు (97.10 శాతం) సర్వేకు వివరాలు వెల్లడించినట్లు తెలిపారు. ఈ సర్వే కోసం లక్షా 3వేల మంది ఎనుమరేటర్లు, 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లను ఉపయోగించుకున్నట్లు తెలిపారు. సర్వేకు ముందు కర్నాటక, బీహార్ రాష్ట్రాల లో అక్కడి అధ్యయనాలను రాష్ట్ర ప్రభుత్వం విస్తృతంగా




పర్యటించి చర్చించిందన్నారు. సమాజంలోని వివిధ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్యా స్థితిగతులను అంచనా వేసి తగిన విద్యా, ఉపాధి, రాజకీయ అవకాశం కల్పించే ఉద్దేశంతో తమ ప్రభుత్వం చారిత్రాత్మక సర్వేను నిర్వహించిందన్నారు.

సర్వే డేటా ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం 2 కీలక బిల్లులను ఆమోదించి దాని ద్వారా విద్య, ఉద్యోగాల్లో స్థానిక సంస్థల్లో 42 శాతం బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించినప్పటికీ అది న్యాయపరమైన చిక్కులను ఎదుర్కొందని మంత్రి వివరించారు. అయినప్పటికీ తమ చిత్తశుద్ధిని నిరూపించుకునేందుకు ఫిబ్రవరి 4వ తేదీని తెలంగాణ సామాజిక, న్యాయ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు.

## రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ పట్టు కోల్పోయింది

### ఎమ్మెల్యేలకు రేవంత్ రెడ్డి కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని జీవన్ రెడ్డి విమర్శ

**కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డి ఖతం చేస్తున్నాడని ఆగ్రహం**
**రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తి కేసీఆర్ కాదన్న జీవన్ రెడ్డి**
**కేసీఆర్‌కు ప్రజలు అంటే గౌరవం ఉందని వ్యాఖ్య**



**హైదరాబాద్, ఏప్రిల్, 15 (సూర్యసేన ప్రతినిధి):** రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ పట్టు కోల్పోయి ందనిమాజీ మంత్రి జీవన్ రెడ్డి విమర్శించారు. ప్రస్తుతంకాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మారిందని ఎద్దేవా చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ,ఎమ్మెల్యేలకు రేవంత్ రెడ్డి కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడంలేదని ఆరోపిం చారు. కాంగ్రెస్‌పార్టీని రేవంత్ రెడ్డి ఖతం చేస్తున్నాడని అన్నారు. కేసీఆర్ తన వయసును గౌరవించి 'అన్న' అని పిలుస్తారని తెలిపారు. కేసీఆర్‌కు ప్రజలంటే గౌరవం ఉందని, ఆయన రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తి కాదని వ్యాఖ్యానించారు. తాను బీఆర్ఎస్ పార్టీలో చేరడంపై స్పందిస్తూ, ఆఖరి వరకుప్రజల కోసమే పోరాడతానని స్పష్టంచేశారు. సాధారణంగా పార్టీ సూచనలను బట్టి ప్రభుత్వం నడుస్తుందని, కానీ రేవంత్ రెడ్డి పాలనలో ప్రభుత్వం సూచన మేరకు పార్టీ నడుస్తుందని విమర్శించారు.

## బీహార్‌లో కొత్త శకం..

**తొలి బీజేపీ సీఎంగా సామ్రాట్ చౌదరి ప్రమాణం - బీహార్ నూతన ముఖ్యమంత్రిగా సామ్రాట్ చౌదరి ప్రమాణ స్వీకారం - రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా బీజేపీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు - డిప్యూటీ సీఎంలుగా విజయ్ కుమార్ చౌదరి, విజేంద్ర ప్రసాద్ యాదవ్ - రాజ్యసభకు వెళ్లిన నితీశ్ కుమార్.. నాయకత్వ మార్పునకు మార్గం సుగమం**



**పాట్నా, ఏప్రిల్, 15 (సూర్యసేన ప్రతినిధి):** బీహార్ రాజకీయాల్లో ఒక చారిత్రక ఘట్టం ఆ విష్కృతమైంది. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా బీజేపీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడింది. బీహార్ 24వ ముఖ్యమంత్రిగా బీజేపీ సీనియర్ నేత సామ్రాట్ చౌదరి ప్రమాణ స్వీకారం చేశారు. పాట్నాలోని లోక్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ సయ్యద్ అతా హస్నైన్ ఆయనతో పదవీ ప్రమాణం చేయించారు. సామ్రాట్ చౌదరితో పాటు జేడీయూ సీనియర్ నేతలు విజయ్ కుమార్ చౌదరి, విజేంద్ర ప్రసాద్ యాదవ్ ఉప ముఖ్య మంత్రులుగా ప్రమాణం చేశారు. మాజీ ముఖ్యమం త్రినితీశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేసి రాజ్యసభకు వెళ్లడంతో ఈకీలక పరిణామం చోటుచేసుకుంది. దీంతో రాష్ట్రంలో బీజేపీ ప్రత్యక్ష నాయకత్వానికి మార్గం సుగమమైంది. ప్రమాణ స్వీకారానికి ముందు సామ్రాట్ చౌదరి రాజ్‌వంశీ నగర్‌లోని హనుమాన్ ఆలయాన్ని సంద ర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**తలపాగా శపథం నెరవేర్చుకున్న సామ్రాట్**

1990లో క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించిన సామ్రాట్ చౌదరి, 1999లోనే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేశారు. 2018 నుంచి బీజేపీలో కీలక నేతగా ఎదుగుతూ వచ్చారు. నితీశ్ కుమార్ బీజేపీతో తెగదెంపులు చేసుకుని మహాఘటబంధన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు, శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా ఉన్న సామ్రాట్ చౌదరి ఒక శపథం చేశారు. నితీశ్‌ను సీఎం పదవి నుంచి దించేంత వరకు తన తలపాగా (మురైఠా) తీయనని ప్రతిజ్ఞ చేశారు. ఈ పంతం ఆయన రాజకీయ జీవితంలో ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. ఇప్పుడు సీఎంగా బాధ్యతలు చేపట్టి తన శపథాన్ని నెరవేర్చుకున్నారు.

**అనుభవజ్ఞులైన డిప్యూటీ సీఎంలు**

నూతన ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్‌చౌదరి, విజేంద్ర ప్రసాద్ యాదవ్ ఇద్దరూ నితీశ్ కుమార్‌కు అత్యంత నమ్మకస్తులు, పరిపాలనలో అనుభవజ్ఞులు. విజయ్ కుమార్ చౌదరిగతంలో పలు కీలక శాఖలు నిర్వహించారు. ఇక, 79ఏళ్ల విజేంద్ర ప్రసాద్ యాదవ్‌ను 'కోసీ ప్రాంత రాజకీయ చాణక్యుడు'గా పిలుస్తారు. 1990 నుంచి వరుసగా ఎన్నికల్లో గెలుస్తూ వస్తున్న ఆయన, ముఖ్యంగా విద్యుత్ రంగంలో చేసిన అభివృద్ధితో ప్రజల్లో మంచి పేరు సంపాదించారు. సామ్రాట్ చౌదరి నాయకత్వంలో ఈ అనుభవజ్ఞులైన నేతలతో కూడిన కొత్త ప్రభుత్వం, రాష్ట్ర అభివృద్ధిని కొనసాగిస్తూ ప్రజల ఆకాంక్షలను ఎలా నెరవేరుస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

## అన్న తమ్ముళ్లు కేబినెట్ లో ఉంటే తప్పేంటీ..!

### జగ్గారెడ్డి కొత్త లాజిక్..



**మెదక్, ఏప్రిల్, 15 (సూర్యసేన ప్రతినిధి):** మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం డబ్బులు లేకుంటే రాజకీయం లేదని పేర్కొన్నారు. అదే సమయంలో కేబినెట్ విస్తరణకు సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటని ప్రశ్నించారు. ఇక తనకు పీసీసీ పదవి ఇవ్వాలని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపైనా జగ్గారెడ్డి స్పందించారు.రాష్ట్ర రాజకీయాలు, మంత్రి పదవులు, ఎన్నికల్లో ధన ప్రవాహం సహా అనేక అంశాలపై గాంధీ భవన్ వేదికగా మీడియాతో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. మంత్రి పదవులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన జగ్గారెడ్డి.. కోమటిరెడ్డి బ్రదర్స్ ఇద్దరికీ కేబినెట్‌లో చోటు ఉండాలన్నారు. మంత్రి పదవి కావాలంటూ గత కొన్ని రోజులుగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పట్టుబడుతున్న వేళ.. జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ప్రస్తుతం తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంత్రివర్గంలో కొనసాగిస్తూనే.. ఆయన సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కూడా మంత్రి పదవి ఇవ్వాలని జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఇద్దరూ కేబినెట్‌లో ఉంటే తప్పేంటని జగ్గారెడ్డి ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా తాను ఇదే చెప్తానని స్పష్టం చేశారు. ప్రస్తుత సమయంలో డబ్బులు లేకుండా రాజకీయం లేదని జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరు డబ్బు పెడితే వాళ్లే నాయకులు అవుతున్నారని చెప్పారు. ఒక ఎమ్మెల్యేగా గెలవాలి అంటే రూ.100 కోట్లు ఖర్చు అవుతున్నాయని పేర్కొన్నారు.ఇక తనను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షుడిగా నియమించాలని ఇటీవల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపైనా జగ్గారెడ్డి స్పందించారు. ఆయన మాట్లాడుతూ ఫ్లోలో పీసీసీ చీఫ్ జగ్గారెడ్డి అని అన్నారనని.. అది కూడా ఏ 3 ఏళ్లకో 4 ఏళ్లకో అన్నట్లు చెప్పారని వెల్లడించారు. ఇప్పుడు అది చర్చ కాదని కొట్టిపారేశారు. ఇక పీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్ కొనసాగవచ్చని తెలిపారు. గ్రామాల్లో రెడ్డిలు, బీసీలు కలిసి ఉంటామని.. కలిసి పని చేస్తామని జగ్గారెడ్డి క్లారిటీ ఇచ్చారు. అదే సమయంలో పీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్ పేరును తానే ప్రతిపాదించానని.. రెడ్లు అంతా సపోర్ట్ చేస్తేనే ఆయన పీసీసీ చీఫ్ అయ్యారని జగ్గారెడ్డి తెలిపారు.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో తాము అంతా కలిసే ఉన్నామని.. తమ బంధాన్ని చెడగొట్టొద్దని జగ్గారెడ్డి హితవు పలికారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి ఓసీ అని.. ఆ పార్టీ అధ్యక్షుడు ఓసీ అని పేర్కొన్న జగ్గారెడ్డి.. అప్పుడు ఎవరూ ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. 10 ఏళ్లు ఎవరైనా దళితుడిని సీఎం ఎందుకు చేయలేదని అడిగారా అని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్‌కు మీడియా భయపడిందని జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

# ప్రహరి గోడ వద్దు -- ఆదర్శ పాఠశాల భవన నిర్మాణం ముద్దు

**- మనం అధినేత ఉప్పరి రమేష్**




**రంగారెడ్డి, ఏప్రిల్ 15 (సూర్య సేన) :** పటాన్ చెరువు జిల్లా పరిషత్ స్కూలును కబ్జా చేసి, వేల కోట్ల విలువచేసే 4 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న సువిశాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయాలని, చేసే ప్రయత్నాలను పూర్వ విద్యార్థులు గా మనంఐక్యమత్యంతో భూ కబ్జాదారులను తరిమి కొట్టాలని పటాన్ చెరువు జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థి, మనం పత్రిక అధినేత, ఉప్పరిరమేష్ అన్నారు. బుధవారం పటాన్ చెరువు జిల్లా పరిషత్ పూర్వ విద్యార్థుల ర్యాలీ, మహా ధర్నా సందర్భంగాఉప్పరి రమేష్ మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పిన చదువులమ్మతల్లిని కొంతమంది భూబకాసురులు చెరపట్టాలని చేసే ప్రయత్నాలను పూర్వ విద్యార్థిగా తీవ్రంగా ఖండిస్తున్నానని రమేష్ అన్నారు. ప్రభుత్వ పాఠశాల కబ్జా అని జిల్లా వ్యాప్తంగా తెలవడంతో ఒక్కసారిగా అదే పాఠశాలలో చదువుకున్న వందలాదిమంది పూర్వ విద్యార్థులు ఏక త్రాటి పైకి రావడం పూర్వ విద్యార్థుల ఐక్యమత్యానికిఇదొక నిదర్శనమని అన్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన చదువులమ్మతల్లి కష్టాల్లో ఉన్నదన్న సంగతి తెలుసుకొని, సంఘటితమై, చదువుల తల్లి పాఠశాలకు అండగా నిలవడానికి నికారసుగా నిలవడం మన పూర్వ విద్యార్థుల మొదటి విజయంగా చూడాలని అన్నారు. పాఠశాలను నేలమట్టం చేసి వందల కోట్ల విలువైన భూమిని కబ్జా అనే సమాచారం వెలుగులోకి రావడంతోనే జిల్లా అధికార యంత్రాంగం కలెక్టర్ తో సహా అందరూ అప్రమత్తం కావడం సంతోష కరమైన విషయమని అన్నారు. జిల్లా కలెక్టర్ స్వయాన పాఠశాల స్థలాన్ని సందర్శించి, పరిశీలించడం, రికార్డులు చూసి, వెంటనే స్పందించి, ప్రహరీ గోడ నిర్మాణానికి ఆదేశించడం సంతోషించదగ్గ విషయం అయినప్పటికీ. ప్రహరీ గోడ నిర్మాణం కాలయాపన తప్ప ఫలితం ఉండదని అన్నారు."ప్రహరీ గోడ వద్దు ఆదర్శ పాఠశాల ముద్దు" అంటూ ఉప్పరి రమేష్ తన ప్రసంగాన్ని ముగించారు. పూర్వ విద్యార్థుల నాయకుడు బెజిగం శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ దొంగల్లాగా మధ్య రాత్రి ప్రభుత్వ పాఠశాల భవనాన్ని కూల్చడం క్షమించరాని నేరం అని అన్నారు. సీసీ ఫుటేజ్ సహాయంతో నిందితులను పసిగట్టి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు. ప్రహరీ గోడ నిర్మాణం కంటే పాఠశాల భవన నిర్మాణం మేలని వెంటనే నూతన పాఠశాల భవన నిర్మాణానికి పూనుకొనాలనిఅన్నారు. పట్టణంలో సామాజిక సేవలో ప్రత్యేకత సంతరించుకునేసామాజిక సేవకుడు (ఆర్ వి ఎస్) =ూా రవి మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతాల కుటుంబాల పిల్లల చదువులకై,100 కోట్ల జూ= నిధులతో ఆదర్శవంతమైన అత్యాధునిక పాఠశాల నిర్మాణ పనులను మొదలు పెట్టాలని అన్నారు. పూర్వ విద్యార్థుల ఐక్యతను చాటుతూ, ఏకత్రాటుపై నిలబడి "మనబడి నిమనమే" ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి నిర్మించుకుందామని అన్నారు. సెంట్రల్ టెలికం బోర్డు మెంబర్ బైండ్ల కుమార్ మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా చదువుకున్న పాఠశాల ఇలా అనాథలకావడంసహించలేకపోతున్నామని అన్నారు. ఎన్ని సమస్యలు ఎదురైన అత్యాధునిక పాఠశాల నిర్మించి తీరుతామని, పారిశ్రామిక ప్రాంతంలోని అన్ని కులాల, మతాల పిల్లలకి ఉచిత నాణ్యమైన, విద్యను అందించాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి కృషి చేస్తామని అన్నారు. అందరికీ సుపరిచితుడు సీనియర్ జర్నలిస్ట్ కస్బా సుధాకర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ స్ఫూర్తితో మన పాఠశాలను పూర్వ విద్యార్థులందరూ ఐక్యమై, ప్రజా ప్రతినిధులపై, ప్రభుత్వంపై ఒత్తిడి పెట్టి, నూతన పాఠశాల ఏర్పాటుకై కలెక్టర్ దగ్గర సమృద్ధిగా ఉన్న 100 కోట్ల జూ= నిధులతో ఆత్యాధునిక పాఠశాల భవనశీ నిర్మాణం ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అందుకు అందరూ సహకరించాలని కస్బాసుధాకర్ అన్నారు. న్యాయవాదులు అంగడి బాలరాజ్, ఎం రామ్మోహన్ లు మాట్లాడుతూ భూ కబ్జాదారులతో ఎటువంటి న్యాయ సమస్యలు ఎదురైనా కోర్టులో ఎదురుకోవడానికి న్యాయవాదులుగా మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. మహిళా నాయకురాళ్లు సరస్వతీ, పద్మావతిలు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో వేల మంది విద్యార్థులు చదివి,వివిధ రంగాలలో సేవలందిస్తున్న పూర్వ విద్యార్థులందరూ ఏకతాటి పైకి రావలసిన అవసరం వచ్చిందని అన్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల ఇబ్బందుల్లో ఉన్నదన్న విషయాన్ని పూర్వ విద్యార్థులు సీరియస్ గా ఆలోచించి, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి, నూతన పాఠశాల భవన నిర్మాణానికి నడుం బిగించాలని అన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి, ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న మంత్రి గళ్ళ నరసింహులు మాట్లాడుతూ ఒక్క రోజులోనే వందలాది మంది పూర్వ విద్యార్థులు గుమి కూడడం చూస్తుంటే, కచ్చితంగా ఊహించని పరిణామం చోటు చేసుకోనున్నదని అన్నారు. కలెక్టర్ వద్దనున్న ప్రజల సి ఎస్ ఆర్ నిధుల నుంచి 100 కోట్లను వెంటనే విడుదల చేసి అత్యున్నత సౌకర్యాల తో ఉన్నత పాఠశాల భవన నిర్మాణ పనులను మొదలు పెట్టాలని మంత్రి గళ్ళ నరసింహులు డిమాండ్ చేశారు.

పట్టణంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులను, ట్రేడ్ యూనియన్ నాయకులను, మహిళా సంఘాల నాయకురాళ్లను, విద్యార్థి సంఘాల నాయకులను, మతం, కులంతో సంబంధం లేని పెద్దలందరినీఆహ్వానించి, ఒక అత్యవసర "సింపోజియంను" ఏర్పాటు చేసి, వెంటనే ప్రభుత్వం అత్యాధునిక అన్ని సౌకర్యాల, మోడల్ పాఠశాల నిర్మాణ పనులను మొదలుపెట్టాలని సింపోసియంలోతీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించాలని అన్నారు. ఏది ఏమైనా ఒక్క రోజులో వందలాదిమంది పూర్వ విద్యార్థులు కూడా గుమికూడడం హర్షించదగ్గ పరిణామం.

# శ్రీ రామానుజుల వారి 10009 తిరు నక్షత్రం 22/4/26

**- సంతోష్ నగర్ శ్రీ వెంకటేశ్వర దేవస్థానం. ప్రధాన అర్చకులు నల్లందిగా శ్రీనివాస చార్యులు**

**రంగారెడ్డి, ఏప్రిల్ 15 (సూర్య సేన) :** జై శ్రీమన్నారాయణ 22-4- 26 భగవత్ రామానుజుల వారి 10009. తిరు నక్షత్రం .పుట్టినరోజు సంతోష్ నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో వైభవంగాజరుపబడును .ఉదయం ఎనిమిది గంటలకు నవ కలశస్నపనం.. పుణ్యాహవాచనం. శ్రీ భగవత్ రామానుజుల వారికి తిరుమంజనం. అష్టోత్తర శతనామ పుష్పార్చన సేవా కాలం నివేదన మంగళ శాసనం తీర్థ ప్రసాద వితరణ. అందరూ ఆహ్వానితులే. జై రామానుజ జై జై రామానుజ. మధ్యాహ్నం మూడు గంటల వరకు మీరందరూ కలిసి శంషాబాద్ చింతల్ ఆశ్రమానికి రాగలరు. భాగ్యనగరంలో ఉన్న ఆలయాలనుండి రామానుజుల వారిని అర్చక స్వాములు తీసుకుని వస్తున్నారు. వారందరినీ సేవించుకునే భాగ్యం చిన్న జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరుగుతుంది. ఈ అవకాశం మళ్లీ మళ్లీ దొరకదు. జై రామానుజ జై జై రామానుజ. సాయంత్రం 8 గంటల వరకు మీ మీ గృహాలకు చేరుకోవచ్చు. సర్వేజనాః సుఖినోభవంతు పునః దర్శన ప్రాప్తిరస్తు.



# విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన



**హుజూర్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 15 (సూర్య సేన) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా బుధవారం హుజూర్‌నగర్‌లోని ఎండీఆర్ హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టౌన్ ఎస్ఐ బండి మోహన్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు కీలక అంశాలపై మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా వినియోగంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితులతో పరిచయాలు పెంచుకోవడం వల్ల సైబర్ నేరాలకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సమయాన్ని చదువుకు కేటాయించి భవిష్యత్తును సురక్షితంగా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించి వాటికి దూరంగా ఉండాలని సూచించారు.

రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ మేరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఓ పింగిలి నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక అవగాహన కల్పించిన పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేతుల మీదుగా లచ్చిమల్ల వెంకన్నకు దళిత రత్న అవార్డు ప్రధానం

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 15 (సూర్య సేన): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రవీంద్రభారతిలో మంగళవారం సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం చీదళ్ల గ్రామానికి చెందిన లచ్చిమల్ల వెంకన్నకు దళిత రత్న అవార్డును తెలంగాణ ప్రభుత్వం నుండి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేతుల మీదు గా అందుకున్నారు. లచ్చిమల్ల వెంకన్న విద్యార్థి దశ నుండి నాయకుడిగా అనేక ఉద్యమాలలో పాల్గొని విద్యార్థుల సమస్యలపై ముందుండి పోరాటం చేస్తూ మరోవైపు చదువులో చురుగ్గా పాల్గొంటూ పేదరికంలో ఉండి చదువుపై దృష్టి సారించి 21 సంవత్సరానికే ఉద్యోగం సాధించాడు. విద్యార్థి నాయకులు తెలంగాణ ఉద్యమకారులు, సామాజిక ఉద్యమకారులు, మరియు నిత్యం దళిత పేదల కోసం పరితపించి అనేక సేవ కార్యక్రమాలలో ముందుండేవారు.

తెలంగాణ ఉద్యమం మొదలు 2001 మొదలుకొని 2014 వరకు,తెలంగాణ సాధన కొరకు జేఏసీతో కలిసి అనేక ఉద్యమాల్లో పాల్గొని 2011లో టి యు టి ఎఫ్ ఏర్పాటులో కీలక భూమిక వహించి ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా, యాదాద్రి జిల్లా అధ్యక్షులుగా, నేడు రాష్ట్ర ప్రధాని కార్యదర్శి గా పదవులు చేపట్టారు. ఒకవైపు ఉద్యోగ వృత్తి తో పాటు మరోవైపు ఉద్యోగుల సమస్యలపై పోరాడుతూ అంబేద్కర్ భావజాలంతో దళిత ఉద్యమానికి దళితుల అభ్యున్నతి కొరకు హైదరాబాద్ కేంద్రంగా ఉద్యమం చేస్తున్నారు. అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని దళిత పేద బడుగు బలహీన వర్గాల కోసం తన శాయశక్తుల పాటుపడుతున్న లచ్చిమల్ల వెంకన్న మునుముందు దళిత,పేద, బడుగు బలహీన వర్గాలను మమేకం చేయడంలో ఇంకా ముందుకు వెళ్లాలని బంధుమిత్రులు ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లచ్చి మల్ల వెంకన్న మాట్లాడుతూ దళిత రత్న అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని అలాగే నాకు ఈ అవార్డు రావడం వలన బాధ్యతలు పెంచాయని అన్నారు.

# మహిళా పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు ప్రణాళికలు రూపొందించాలి






**- జూన్ 2 వరకు ప్రతి మండలంలో 10 నూతన వ్యాపారులను గుర్తించాలి**
**- ఉద్యమి ఆధార్ తో ప్రభుత్వ సహకరం**
**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట, ఏప్రిల్ 15 (సూర్య సేన) :** మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు తగిన ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సెర్ప్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సెర్ప్ సిబ్బందికి నిర్వహించిన ఉద్యమి ఆధార్ శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలాల్లో మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేస్తున్న చిన్న తరహా వ్యాపారాలకు సంబందించిన ప్రగతిని కలెక్టర్ సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, అందుకు తగిన విధంగా ప్రతి మండలంలో 10 నూతన వ్యాపారులను గుర్తించి జూన్ 2 వరకు గ్రౌండింగ్ చేయించాలని సూచించారు. ఇప్పటి వరకు ఏర్పాటు చేసిన వ్యాపారాలకు సంబందించి ఉద్యమి ఆధార్ సర్టిఫికెట్ అందించాలని సూచించారు. మహిళా సంఘ సభ్యులు చేస్తున్న కార్యక్రమాలకు ప్రభుత్వ మద్దతు సంపూర్ణంగా లబిస్తుందన్నారు. ఉద్యమి ఆధార్ సర్టిఫికెట్ పొందడం ద్వారా చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి బ్యాంక్ ల ద్వారా పెద్ద మొత్తంలో రుణాలు పొందే అవకాశం ఉందన్నారు. ఉద్యమి ఆధార్ సర్టిఫికెట్ ద్వారా ప్రభుత్వ సహకారంతో పాటు ప్రభుత్వ టెండర్ లలో పాల్గొనే అవకాశం లబిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో శిరీష, జిల్లా పరిశ్రమల అధికారి ప్రవీణ్ కుమార్, శోభారాణి, డీఆర్డీఏ అదనపు సంచాలకులు సురేష్ ట్రైనర్ రాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కుల వ్యవస్థను నిర్మూలించాలి: టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి



హుజూర్నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 15 (సూర్య సేన): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా హుజూర్‌నగర్‌లో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి మాట్లాడుతూ, భారతదేశంలో కొనసాగుతున్న కులవ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని సుప్రీంకోర్టును కోరారు. ప్రపంచంలో సుమారు 176 దేశాలు ఉన్నప్పటికీ, భారతదేశంలో ఉన్నంత విస్తృతమైన కుల వ్యవస్థ ఇతర దేశాల్లో లేదని ఆయన పేర్కొన్నారు. కుల వ్యవస్థ నిర్మూలన కోసం అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేశారని గుర్తుచేశారు. ఇటీవల కాలంలో తెలుగు రాష్ట్రాలలో కులవ్యవస్థ నిర్మూలనపై విస్తృత చర్చ జరుగుతోందని తెలిపారు. క్రైస్తవ మతంలోకి మారిన దళితులకు ప్రభుత్వ సౌకర్యాలు వర్తించవని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కూడా చర్చనీయాంశమైందన్నారు.

మూడువేల సంవత్సరాల చరిత్ర కలిగిన కుల వ్యవస్థ ఇప్పటికీ కొనసాగడానికి వివాహ వ్యవస్థ ప్రధాన కారణమని సామాజిక శాస్త్రవేత్తల పరిశోధనలు వెల్లడిస్తున్నాయని చెప్పారు. కులాంతర వివాహాలు కుల వ్యవస్థను బలహీనపరుస్తాయని పేర్కొన్నారు. 2002లో సుప్రీంకోర్టు జడ్జి ఇచ్చిన తీర్పులో కులాంతర వివాహం తప్పు కాదని స్పష్టం చేసినప్పటికీ, సమాజంలో ఇంకా ఇలాంటి వివాహాలపై వ్యతిరేకత కొనసాగుతోందన్నారు.

కులాంతర వివాహాలు చేసుకున్న వారిపై వివక్ష, బహిష్కరణ, దాడులు జరుగుతున్నాయని, కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పోలీసు, న్యాయ వ్యవస్థలు విశాల దృక్పథంతో వ్యవహరించి కులాంతర వివాహాలు చేసుకున్న వారికి న్యాయం చేయాలని కోరారు. కుల వ్యవస్థ నిర్మూలనలో సుప్రీంకోర్టు కీలకపాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, మనీ, నాగరాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎస్.కె పాషా ఎన్నిక



**సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 15 (సూర్య సేన) :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ఎలక్ట్రానిక్ మీడియా సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడుగా ఎస్ఎన్9 సీఈఓ ఎస్ కే పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక మెడికల్ అసోసియేషన్ భవనంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాల్వాయి జానయ్య, ముషం హరి ప్రసాద్ లు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తున్న ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అని పేర్కొన్నారు. యువ జర్నలిస్టులు సంఘం బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అనంతరం ఆయనకు శాలువాకప్పి ఘనంగా సన్మానించారు.

శుభాకాంక్షలు తెలిపిన వారిలో జాతీయ కౌన్సిల్ సభ్యులు శ్రీరాముల కృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు లింగాల సాయిబాబా, కార్యదర్శి నందిపాటి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు నజీర్ ఖాన్, చివ్వేంల మండల అధ్యక్షులు కొంగల సతీష్, కమిటీ సభ్యులు ఏ అనిల్ కుమార్, సందీప్ తదితరులు ఉన్నారు.


# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**- ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**

**సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 15 (సూర్య సేన) :** తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రివర్యులు కెప్టెన్.ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి , నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి , ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ సహకారంతో లబ్ధిదారులు 1) దొంతగాని నరేష్ నివాసం:- అన్నారం(ఎన్), పెన్ పహాడ్ మండలం, 31,000/- (ముప్పై ఒక్క వేల రూపాయలు) ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం అందజేశారు.

# రాబోవు మూడు రోజుల లో పెరగనున్న ఎండలు



**రంగారెడ్డి, ఏప్రిల్15 (సూర్య సేన):**

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే మూడు రోజులు పాటు గరిష్ట ఉష్ణోగ్రతను నమోదు అవుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది రేపు ఆదిలాబాద్, కొమరం భీమ్, మంచిర్యాల, నిజామాబాద్, ఖమ్మం జిల్లాలలో వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిసింది ఈరోజు గరిష్టంగా ఆదిలాబాద్ లో 43.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. ఈనెల 19 వరకు పొడి వాతావరణం ఉంటుందని, ఈనెల 20, 21. ఐ ఎం డి అంచనా వేసింది.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలకు కృషి





**– ఇంటర్‌లో ప్రతిభ చూపిన 'ప్రభుత్వ' విద్యార్థులకు శుభాకాంక్షలు**
**– ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**
**– మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**

**భానుపురి, ఏప్రిల్ 15 (సూర్య సేన) :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనపై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి భాను నాయక్ తో కలిసి కళాశాల ప్రిన్సిపాల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాల కల్పనకు చర్యలు కృషి చేస్తానని తెలిపారు. తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, గదుల్లో విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, భవనాలు, బెంచీలు, ఇతర ఫర్నీచర్, అవసరమైన జాబితాను సిద్ధం చేసి అందజేయాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే ఉచితంగా నాణ్యమైన ఇంటర్మీడియట్ విద్య అందుతుందని, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, అత్యంత ఆధునికమైన లాబరేటరీలతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో తాటి ఉదయశ్రీ 980/1000, ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ ఎల్ఎండి టీ(ఎల్ ఎం ఢ డిటి) దరావత్ సరిత 984/1000, ప్రథమ సంవత్సరంలోబైపిసి జనగాం శ్రీకర్ 431/440, హెచ్ ఈ సి

(హెచ్ఈసి)అమతుల్ రకుల్ షరియా 465/500 మార్కులు సాధించినందుకు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పెరుమళ్ల యాదయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు కొనతం రాజేష్ రెడ్డి, కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, కళాశాల లెక్చలర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా"అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత పై అవగాహన







**– పిల్లల రోడ్డు భద్రత దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ**
**– "రోడ్డు భద్రత అందరి బాధ్యత -- నియమాలు పాటిస్తే ప్రాణాలు కాపాడవచ్చు"**
**– జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్, ఐపీఎస్**

**నల్గొండ టౌన్, ఏప్రిల్ 15 (సూర్య సేన) :** నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత ప్రత్యేక కార్యక్రమం మూడవ రోజు (డే–3)గా పిల్లల రోడ్డు భద్రత దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మౌంట్ ఫోర్ట్ స్కూల్ (సీబీఎస్ఈ) లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించ బడింది. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల ప్రాముఖ్యతను వివరించారు. చిన్న వయస్సులోనే రోడ్డు భద్రత నియమాలను తెలుసుకొని వాటిని కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఆయన తెలిపారు.

విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అనే విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. హెల్మెట్ వినియోగం లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాలలో నల్లగొండ జిల్లాలో ప్రతి సంవత్సరం ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు హెల్మెట్ కొనివ్వమని లేఖలు రాయడం ద్వారా కుటుంబ స్థాయిలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించవచ్చని అన్నారు. అలాగే విద్యార్థులకు రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వినియోగించడం ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడంస్కూల్‌కు వెళ్లే సమయంలో ఇరుపక్కల చూసుకొని జాగ్రత్తగా దాటడం ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం కారులో ప్రయాణించే సమయంలో సీట్‌బెల్ట్ వినియోగించడం

స్కూల్ బస్సులో ఎక్కడం, దిగడం సమయంలో పాటించాల్సిన భద్రతా నియమాలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భాగంగా విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రతపై మునుగోడు క్రాస్ రోడ్డులో హ్యూమన్ చైన్ నిర్వహించారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించాలనే లక్ష్యాన్ని వెల్లడించారు. రోడ్డు భద్రత నియమాలను పైన మరియు తల్లితండ్రులకు హెల్మెట్ పైన అవగాహన కల్పిస్తూ లేఖలు రాసిన విద్యార్థులకు జిల్లా ఎస్పీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్. ఐ లు గోపాల్ రావు, సతీష్,ఇతర పోలీస్ అధికారులు, స్కూల్ ప్రిన్సిపాల్ బాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ 2026 లో ప్రజలు భాగస్వాములు కావాలి



**– మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**

**సూర్యాపేట, ఏప్రిల్ 15 (సూర్య సేన) :** కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ 2026 లో సూర్యాపేట పట్టణ ప్రజలు భాగస్వాములు అయ్యి సూర్యాపేట పట్టణాన్ని మరొక్క సారి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుటకు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు, బుధవారం సాయంత్రం పట్టణంలోని

సద్దుల చెరువు కట్ట పై వాకర్స్ తో ఏర్పాటు చేసిన స్వక్ష సర్వేక్షన్ అవైర్ నెస్ కార్యక్రమానికి హాజరు అయ్యి మాట్లాడినారు. ప్రజలు తమ ఇండ్లలోని తడి –పొడి, హాని కరమయిన చెత్తను వేరు చేసి ఇవ్వాలి అన్నారు...మురికి కాలువలలో చెత్త చేదారం వేయవొద్దని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రముగా వుంచు కోవాలి అన్నారు, మున్సిపల్ కమీషనర్ సియేచ్. హన్మంత రెడ్డి మాట్లాడుతూ 2026లో సూర్యాపేట ను జాతీయ స్థాయిలో ముందు ఉంచుటకు ప్రజలు సహకారం, సలహాలు సూచనలు ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమములో వైస్ ఛైర్మెన్ యండి. షఫీ ఉల్లా, కౌన్సిలర్ కుమ్మరి కుంట్ల వేణు, గుణగంటి హేమ సతీష్,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, డి. ఇ సత్యారావు, జూనియర్ అసిస్టెంట్ యండి గౌసుద్దిన్,ఎస్. ఎస్. ఆర్. ప్రసాద్, టీఎంసీ శ్వేత, టెక్నీకల్ పర్సన్ రంజిత్ కుమార్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రత సామాజిక బాధ్యత నిర్లక్ష్యాన్ని వీడాలి ప్రాణాలను కాపాడుకోవాలి















**– తెలంగాణ రాష్ట్ర డిజిపి శివదర్ రెడ్డి**
**– "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా "అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రతపై అవగాహన**

**నల్గొండ / నకిరేకల్, ఏప్రిల్ 15 (సూర్య సేన) :** రోడ్డు భద్రత సామాజిక బాధ్యత నిర్లక్ష్యాన్ని వీడాలి ప్రాణాలను కాపాడుకోవాలని తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి అన్నారు. బుధవారం అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా డిజిపి శివధర్ రెడ్డి నల్లగొండ జిల్లాలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చిట్యాల మండలం వెలిమినేడు వద్ద నేషనల్ హైవే–65 పై "నీ వాహనం వేగంగా వెళ్తుంది.. కానీ నీ జీవితం ఆగిపోతుంది" అనే హెచ్చరిక నినాదంతో ప్రమాదానికి గురైన కారును ప్రదర్శిస్తూ ఏర్పాటు చేసిన ప్రత్యేక హోర్డింగ్‌ను తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి డిఐజి ఎల్.ఎస్. చౌహన్, నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ప్రారంభించారు. అనంతరం పిల్లల రోడ్డు భద్రత దినోత్సవం సందర్భంగా నకిరేకల్ పట్టణ పరిధిలోని నారాయణ హై స్కూల్ ను సందర్శించి పాఠశాల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాల పాటింపు, హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ ప్రాముఖ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్వారా భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా మారాలని సూచించారు. అనంతరం నకిరేకల్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జ్ మంత్రి, ఎస్సీ ఢ ఎస్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం, డైరీ ఫామ్ చైర్మెన్ గుత్త అమిత్ రెడ్డి, శాసనసభ సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మందుల శ్యాముల్, తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి, జోగులాంబ గద్వాల్ రేంజ్ డిఐజి ఎల్. హెచ్. చౌహన్, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్, సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ హాజరయ్యారు. అనంతరం మంత్రివర్యులు అడ్లురి లక్ష్మణ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా మోటార్ సైకిల్ పై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, అలాగే కార్లలో వెళ్లేవారు సీటు బెల్టు ధరించాలని చెప్పారు. వాహనాలపై వెనుక ఉన్నవారు సైతం హెల్మెట్లు ధరించాలని అన్నారు. పోలీసు అధికారులు రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి జాతీయ రహదారులు ,ఇతర రహదారులపై అతివేగంతో వెళ్లే వాహనాలను నియంత్రించేందుకు పెట్రోలింగ్ పెంచాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ రహదారి భద్రతపై దృష్టిసారించాలని, ఈ విషయంపై అందరికీ అవగాహన కల్పిస్తే రహదారి ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. నల్గొండ జిల్లాలో అండర్ పాస్ రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో హత్యలతో పోలిస్తే రోడ్డు ప్రమాదాలలో చనిపోయేవారి సంఖ్య ఎక్కువగా ఉందని, రోడ్డు ప్రమాదాల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రత్యేకించి రహదారి భద్రతపై అలైవ్ అరైవ్ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతున్నదని, పోలీసు, ట్రాన్స్పోర్ట్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సంవత్సరానికి 800 మంది హత్యలకు గురై చనిపోతుండగా ,రోడ్డు ప్రమాదాలలో 7500 మంది చనిపోతున్నారన్నారు.

నల్గొండ జిల్లాలో హత్యల కారణంగా 24 మంది చనిపోతే రోడ్ యాక్సిడెంట్లలో 325 మంది చనిపోతున్నారని, సూర్యాపేట జిల్లాలో హత్యల కారణంగా 25 మంది, రోడ్డు ప్రమాదాలలో 230 మంది గత సంవత్సరం చనిపోయినట్లు ఆయన గణాంకాలు వివరించారు. అన్ని శాఖల సమన్వయంతో వీటిని తగ్గించాల్సిన అవసరం ఉందని, ఈ కార్యక్రమంలో ప్రజాప్రతిని, అధికారులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. వాహనాలు నడిపేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యంగా ఉండవద్దని, టు వీలర్ పై వెళ్లేవారు హెల్మెట్ ,ఫోర్ వీలర్ పై వెళ్లేవారు సీట్ బెల్ట్ ధరించాలని, వాహనం వెనక కూర్చున్న వారు సైతం తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని అన్నారు. రహదారుల పై చనిపోయిన వారిలో 65% కాలినడకన వెళ్లేవారు, మోటార్ సైకిల్ పై వెళ్లేవారే చనిపోతున్నారని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని , హెల్మెట్ ధరించాలని ఎవరు వాహనదారునికి చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ జాతీయ రహదారి నిడివి జిల్లాలో ఎక్కువగా ఉ న్నందున రోడ్డు మీద వెళ్లేవారు తిరిగి క్షేమంగా ఇంటికి వస్తారో లేదో అన్న ఆందోళన ఉందని , రోడ్డు ప్రమాదాల నివారణకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, అరైవ్,ఆ లైవ్ గొప్ప కార్యక్రమం అని అన్నారు. రోడ్డు ప్రమాదాల పట్ల జిల్లాలోని ప్రజలందరూ చైతన్యవంతం కావాలని, తమ నియోజకవర్గ పరిధిలో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంతటా రోడ్డు భద్రత కార్యక్రమాలు చేపట్టామని, హెల్మెట్ లేని వారు తప్పకుండా హెల్మెట్ కొనుక్కుని ధరించి వాహనాలు నడపాలని, జిల్లాలో రోడ్ సేఫ్టీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, జిల్లాలో రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి కృషి చేస్తామని తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో జాతీయ రహదారి నిడివి ఎక్కువగా ఉందని, గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లా యంత్రాంగం, పోలీసులు తీసుకున్న చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గాయని 2024 సంవత్సరం జిల్లాలో రోడ్డు ప్రమాదాల వల్ల 390 మంది చనిపోతే, గత సంవత్సరం 347 మంది చనిపోయారని తెలిపారు. ముఖ్యంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, పరిసరాలను గమనిస్తూ వాహనం నడపడం చాలా ముఖ్యమని, "నాకు డ్రైవింగ్ తెలుసు" అనే నిర్లక్ష్య భావన ప్రమాదాలకు దారితీస్తుందని సూచించారు. రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తాఅమిత్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు , తదితరులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, హెల్మెట్ ధరించడం, అతివేగం తగ్గించడం, మద్యం సేవించి వాహనం నడపకుండా ఉండడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాపాయం నుంచి బయటపడ్డ ఒక వ్యక్తి తన అనుభవాన్ని విద్యార్థులతో పంచుకుంటూ, ప్రమాద సమయంలో హెల్మెట్ ధరించడం వల్లే ఈరోజు సురక్షితంగా జీవిస్తున్నానని తెలిపారు. అలాగే ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్ లో ఆసుపత్రికి తరలించిన పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం 2000 మందికి హెల్మెట్లను ఇన్చార్జి మంత్రి, డిజిపిల చేతుల మీదుగా వాటిని అందజేశారు. నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని సుమారు 40 మంది గ్రామ సర్పంచ్లు తమ గ్రామ పరిధిలో హెల్మెట్ లేకుండా వాహనాలు నడపమని తీర్మానిస్తూ తీసుకున్న నిర్ణయాలను రాతపూర్వకంగా మంత్రికి అందజేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా సమావేశ ప్రాంగణంలో కంటి చికిత్స శిబిరాన్ని అరైవ్ అలైవ్ పై ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని సందర్శించారు. అలాగే ప్రమాదానికి గురైన వ్యక్తిని వెంటనే స్పందించి గోల్డెన్ అవర్ లో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వెంకన్న అనే వ్యక్తికి తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా కేంద్ర ప్రభుత్వం పథకం కింద రూ. 25,000 నగదు ప్రోత్సాహకం అందజేశారు.

ఈ కార్యక్రమానికి హాజరైన వారందరి చేత రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ రమేష్,డిఎస్పీ లు శివరాం రెడ్డి, రాజశేఖర్ రాజు, శ్రీనివాస్ రావు ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి, పున్న కైలాస్ నేత, మున్సిపల్ చైర్మన్ రజిత, సిఐలు, ఎస్ఐలు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సంపాదకీయం

గురువారం, ఏప్రిల్ 16, 2026

# ఆమె ఆస్తి.. ఆమె ఇష్టం

ఆధునిక సమాజంలో మహిళా సాధికారతకు అసలైన అర్థం ఆమె ఆర్థిక స్వాతంత్ర్యం. భారతీయ సమాజంలో వివాహం అనేది కేవలం ఇద్దరు వ్యక్తుల కలయిక మాత్రమే కాదు, రెండు కుటుంబాల ఆర్థిక ప్రయాణం కూడా. నేటి ఆధునిక కాలంలో చాలా వరకు భార్యాభర్తలిద్దరూ సంపాదిస్తున్నారు. ఉమ్మడి లక్ష్యాల కోసం కలిసి ఆస్తులు కొంటున్నారు. అయితే, దురదృష్టవశాత్తూ ఆ బంధం విడాకుల వరకు వెళ్తే.. మరి వారు ఇద్దరూ కలిసి కొనుగోలు చేసిన ఆస్తి ఎవరిది? అనే ప్రశ్న వివాదంగా మారుతోంది. ఇటీవల '1 ఫైనాన్స్' నిర్వహించిన అధ్యయనం ప్రకారం, విడాకులు తీసుకున్న వారిలో 67 శాతం మంది తాము విడిపోకముందే తీవ్రమైన ఆర్థిక విభేదాలు ఎదుర్కొన్నట్లు తేలింది. అంతేకాకుండా, 43 శాతం కేసుల్లో విడాకులకు ప్రధాన కారణం ఆర్థిక సమస్యలే కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో వైవాహిక ఆస్తుల యాజమాన్యంపై చట్టం ఏం చెబుతోంది? ఇటీవల తెలంగాణ హైకోర్టు ఇచ్చిన కీలక తీర్పు ప్రాధాన్యత ఏమిటి? అనే అంశాలను చూద్దాం. టైటిల్ డీడ్ వర్సెస్ కంట్రిబ్యూషన్: చట్టం ఏం చెబుతోంది? 1955 హిందూ వివాహ చట్టం ప్రకారం, ఆస్తి ఎవరి పేరు మీద ఉంటే వారే యజమాని అనేది ప్రాథమిక సూత్రం. కేవలం పెళ్లి చేసుకున్నంత మాత్రాన భర్త ఆస్తిలో భార్యకు లేదా భార్య ఆస్తిలో భర్తకు సగం వాటా దానంతట అదే రాదు. ఇటీవల అమిష్ అగర్వాలా కేసులో తెలంగాణ హైకోర్టు ఒక స్పష్టమైన తీర్పునిచ్చింది. భర్త పేరు మీద ఉన్న నివాస ఆస్తిలో తనకూ వాటా కావాలని భార్య కోరగా కోర్టు దాన్ని తోసిపుచ్చింది. 'వివాహం జరిగినంత మాత్రాన స్థిరాస్తిపై ఉమ్మడి యాజమాన్యం ఏర్పడదు' అని కోర్టు స్పష్టం చేసింది. ఆస్తి కొనుగోలులో తమ ఆర్థిక భాగస్వామ్యం ఉందనడానికి బ్యాంకు స్టేట్‌మెంట్లు వంటి పక్కా ఆధారాలు చూపాలని న్యాయస్థానం పేర్కొంది. వినీతా సక్సేనా కేసు మినహాయింపు. సుప్రీంకోర్టు కొన్ని సందర్భాల్లో దీనిపై విభిన్నంగా స్పందించింది. వినీతా సక్సేనా వర్సెస్ పంకజ్ పండిట్ (2006) కేసులో ఆస్తి భర్త పేరు మీద ఉన్నప్పటికీ భార్యకు అనుకూలంగా తీర్పు వచ్చింది. గృహిణిగా ఆమె అందించిన సేవలు, ఇంటి నిర్వహణలో ఆమె పడిన శ్రమను 'పరోక్ష సహకారం'గా గుర్తించి హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 27 కింద ఆమెకు హక్కు కల్పించింది. నేటికీ చాలామందిలో ఆస్తి విషయంలో కొన్ని తప్పుడు అవగాహనలు ఉన్నాయి. 1 ఫైనాన్స్‌లో విల్, ఎస్టేట్ ప్లానింగ్ హెడ్ శ్రద్ధా నీలేశ్వర్ కొన్ని కీలక విషయాలను వివరించారు. తాను తెలిపిన వివరాలు కింది విధంగా ఉన్నాయి. పెళ్లయ్యాక కొన్న ఆస్తిలో భాగస్వామికి ఆటోమేటిక్‌గా 50% వాటా రాదు. 'షమీమా ఫరూకీ వర్సెస్ షాహిద్ ఖాన్ (2015)' కేసు ప్రకారం, ఆస్తిలో నివసించే హక్కు మాత్రమే ఉంటుంది తప్ప, పూర్తి యాజమాన్య హక్కులు ఉండవు. చాలామంది పన్ను ఆదా కోసం ఒకరి పేరు మీదనే ఆస్తులు కొంటారు, కానీ విడాకుల సమయంలో ఇది రెండో వ్యక్తికి చట్టపరమైన ఇబ్బందులు కలిగిస్తోంది. ప్రస్తుతం 42 శాతం మంది పురుషులు తమ సంపాదనలో సగటున 38 శాతాన్ని భరణం లేదా వివాహ సంబంధిత రుణాలకే వెచ్చిస్తున్నారు. ఇది ఆర్థిక ప్రణాళికలో రికార్డుల ప్రాధాన్యతను చెబుతోంది. నిపుణుల సూచనలు. భవిష్యత్తులో ఆస్తి తగాదాలు తప్పించుకోవడానికి కొనుగోలు సమయంలోనే భార్యాభర్తలిద్దరి పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయించాలి. దీనివల్ల సెక్షన్ 80సీ, సెక్షన్ 24(ఎ) కింద ఇద్దరూ పన్ను మినహాయింపు పొందవచ్చు. డౌన్ పేమెంట్స్ లేదా ఈఎంఐలు చెల్లించినప్పుడు ఆ లావాదేవీల రికార్డులను, బ్యాంక్ స్టేట్‌మెంట్లను భద్రపరుచుకోవాలి. ఆస్తిలో ఎవరి వాటా ఎంతో దస్తావేజుల్లోనే పేర్కొనడం ఉత్తమం. వివాహం అనేది నమ్మకంతో కూడిన బంధం అయినప్పటికీ, ఆర్థిక విషయాల్లో పారదర్శకత ఉండటం నేటి కాలంలో అత్యవసరం. చట్టపరమైన చిక్కులు రాకముందే మేల్కొని ఆస్తులకు సంబంధించిన సరైన పత్రాలను సిద్ధం చేసుకోవడం ఇరు పక్షాలకు శ్రేయస్కరం. తాజాగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వెలువరించిన ఒక తీర్పు ఈ విషయాన్ని మరోసారి ఘంటాపథంగా నొక్కి చెప్పింది. "భార్యకు పుట్టింటి నుండి వచ్చిన ఆస్తిపై భర్తకు ఎలాంటి చట్టబద్ధమైన హక్కు ఉండదు" అని స్పష్టం చేస్తూ, మహిళల ఆత్మగౌరవానికి మరియు ఆస్తి హక్కులకు న్యాయస్థానం ఒక గట్టి రక్షణ కవచాన్ని నిర్మించింది. ఈ కేసులో హైకోర్టు ధర్మాసనం అత్యంత కీలకమైన అంశాలను ప్రస్తావించింది. మహిళలు తమ పుట్టింటి (తల్లిదండ్రుల) నుండి వారసత్వంగా పొందిన ఆస్తిపై పూర్తి నియంత్రణ కలిగి ఉంటారని తేల్చి చెప్పింది. ఆ ఆస్తిని ఎవరికి ఇవ్వాలి? ఎప్పుడు అమ్మాలి? ఎవరికి బహుమతిగా ఇవ్వాలి? అనే నిర్ణయం కేవలం ఆ మహిళదే. ఈ ప్రక్రియలో భర్త అనుమతి గానీ, సమ్మతి గానీ అవసరం లేదు. వివాహం జరిగినంత మాత్రాన భార్య ఆస్తిపై భర్తకు సహజసిద్ధమైన హక్కులు లభించవు. హిందూ వారసత్వ సవరణ చట్టంలోని సెక్షన్ 15(2)(జీ) ప్రకారం, ఒక మహిళకు ఆమె పుట్టింటి నుండి వచ్చిన ఆస్తి, ఆమెకు సంతానం లేని పక్షంలో తిరిగి ఆమె తండ్రి వంశానికే చెందాలి తప్ప అత్తగారింటికి కాదు. ఈ వివాదం ఒక ఆసక్తికరమైన మలుపు నుండి మొదలైంది. ఒక మహిళ తనకు తన తల్లిదండ్రుల నుండి వచ్చిన ఆస్తిని తన మనవరాలికి ఇష్టపూర్వకంగా రాసిచ్చింది. అయితే, "భార్య ఆస్తిలో భర్తగా నాకు వాటా ఉండాలి" అంటూ ఆమె భర్త కోర్టు మెట్లు ఎక్కారు.

సూర్యసేన
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9951241048




### డ్యామేజ్ కంట్రోల్ కోసం

# వైసీపీ రూట్ మార్చిందా?

విశాఖపట్టణం, : ఏపీ పాలిటిక్స్‌లో గాజువాకకు స్పెషల్ పొలిటికల్ బ్యాగ్రౌండ్ ఉంది. మిగిలిన నియోజకవర్గాల్లాగా..ఇక్కడ క్యాస్ట్ పాలిటిక్స్ చేయడం అంత ఈజీ కాదన్న అభిప్రాయం ఉంది. అయితే గత ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగానే కాదు..గాజువాకలోనూ వైసీపీ వేసిన వ్యూహాలు ఏ మాత్రం వర్కౌట్ కాలేదు. ఘోర పరాజయం తప్పలేదు. దీంతో ఇప్పుడు లోకల్ బాడీ ఎన్నికలకు ముందు వైసీపీ పెద్దలు కాస్త అలర్ట్ అయినట్లు కనిపిస్తోంది. గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని వైసీపీ స్టేట్ పొలిటికల్ అఫైర్స్ కమిటీలో సభ్యుడిగా నియమించింది. వైసీపీకి పీఏసీ అనేది చాలా ప్రెస్టీజియస్. సీనియర్ లీడర్లు, మాజీ మంత్రులు, కీలక నేతలకు మాత్రమే చోటు దక్కుతుంది.కానీ గాజువాకలో కేవలం ఒకే ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచిన తిప్పల నాగిరెడ్డిని పీఏసీలోకి తీసుకోవడం వెనుక వైసీపీ స్ట్రాటజీ ఏంటన్నది విశాఖ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. నాగిరెడ్డి కేవలం ఒకే ఒక్కసారి గెలిచినా సరే సంచలన విజయాన్ని రికార్డు క్రియేట్ చేశారు. 2019లో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను 16వేల ఓట్లతో ఓడించి తన పేరు రీసౌండ్ చేసేలా గుర్తింపు పొందారు. అయితే మాత్రం ఏం లాభం..గత ఎన్నికల్లో వైసీపీ అనూహ్యంగా ఆయన్ను పక్కన పెట్టింది. వృద్ధాప్యం.. అనారోగ్యం.. కారణంగా తన కుమారుల్లో ఎవరో ఒకరికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలంటూ నాగిరెడ్డి హైకమాండ్‌కు ఛాయిస్ ఇచ్చి సైలెంట్ అయిపోయారు. పవన్‌ను ఓడించిన నేతగా నాగిరెడ్డికి క్రెడిట్ ఉన్నా తన కుమారులకు టికెట్ ఇవ్వాలంటూ ఆయన చేసిన రిక్వెస్ట్‌ను వైసీపీ అధిష్టానం లైట్ తీసుకుంది. క్యాస్ట్ ఈక్వేషన్స్‌తో యాదవ సామాజికవర్గానికి చెందిన నేతను బరిలో నిలిపితే విజయం వరిస్తుందని అంచనా వేసి ఉరుకూటి చందు అనే నేతకు నియోజకవర్గ బాధ్యతలు కూడా అప్పగించారు. వైసీపీ తీసుకున్న ఈ నిర్ణయం గాజువాకలో గందరగోళం సృష్టించినా సరే పార్టీ పెద్దలు వెనక్కి తగ్గలేదు. యాదవ సామాజికవర్గానికి చెందిన ఉరుకూటి చందుకే టికెట్ అనే సంకేతాలను బలంగా పంపారు. అంతా బాగానే ఉందనుకున్న సమయంలో..కాపు సామాజికవర్గానికి చెందిన గుడివాడ అమర్‌నాథ్‌ను లాస్ట్ మినిట్‌లో గాజువాక బరిలోకి దించారు. కూటమి తరుపున యాదవ సామాజికవర్గ నేత పల్లా శ్రీనివాసరావు బరిలోకి దిగడంతో..కాపు ఈక్వేషన్స్.. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ అంటూ వైసీపీ వేసిన స్కెచ్‌లన్నీ గాల్లో కొట్టుకుపోయాయి. రాష్ట్రంలోని 175 ఎమ్మెల్యేల్లో.. గాజువాకలోనే టీడీపీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌కు అత్యధిక మెజార్టీ వచ్చింది.ఘోర ఓటమి తర్వాత ఇప్పుడు వైసీపీ పెద్దలకు అసలు సీన్ అర్థమైందన్న టాక్ వినిపిస్తోంది. త్వరలో స్థానిక, విశాఖ కార్పొరేషన్ ఎన్నికలు రానుండటంతో పట్టు నిలుపుకోవాలన్న ఉద్దేశంతో కీలక నిర్ణయాలు తీసుకుంటుందట. ఇందులో భాగంగా తిప్పల నాగిరెడ్డిని మళ్లీ తెరపైకి తెచ్చారని అంటున్నారు. అప్పటికే అనారోగ్యంతో ఉన్నానని, వయోభారంతో రాజకీయాల్లో కొనసాగలేనని రెండేళ్ల క్రితమే చేతులెత్తేసిన తిప్పల నాగిరెడ్డిని మళ్లీ పొలిటికల్ స్క్రీన్ తెస్తూ..పార్టీ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ మెంబర్‌గా నియమించింది. ఈ నిర్ణయం వెనుక వైసీపీ పెద్ద కసరత్తే చేసిందన్న టాక్ వినిపిస్తోంది.ప్రస్తుతం వైసీపీకి గాజువాకలో దిక్కూమొక్కూ లేదు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన గుడివాడ అమర్‌నాథ్ చోడవరం నియోజకవర్గానికి వెళ్లిపోయారు. దీంతో వైసీపీకి నియోజకవర్గాన్ని నడిపే నాయకుడు కరువయ్యాడు. గ్రేటర్ విశాఖ సిటీలోనే ఇలాంటి దుస్థితి ఉంటే కష్టమని భావించి నాగిరెడ్డికి హితబోధ చేసి మరీ ఈ బాధ్యతలు అప్పగించారని గుసగుసలు వినిపిస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో టికెట్ సంగతి తర్వాత ముందు నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయాలని నాగిరెడ్డికి టాస్క్ ఇచ్చారట. చెరోదారిలో వెళ్లిపోయిన తన కుమారులను కూడా దారికి తెచ్చుకుని పార్టీకో దారి చూపిస్తారనే ఆశలతోనే వైసీపీ నాగిరెడ్డికి పీఏసీ చాన్స్ ఇచ్చారని అంటున్నారు. కూటమి నుంచి ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొని నాగిరెడ్డి గాజువాకలో వైసీపీకి పూర్వవైభవం తీసుకొస్తారో లేదో చూడాలి.

# వేసవిలో పశుసంరక్షన మార్గదర్శకాలు పాటించాలి

**వేడి గాలులకు పశువుల్లో ఆరోగ్య సమస్యలు**

**పశుపోషక శాఖ క్షేత్ర స్థాయి సిబ్బందికి సూచనలు**

**పశుసంవర్ధక శాఖ సంచాలకులు దామోదర్ నాయుడు..**

విజయవాడ, : వేసవికాలంలో సంభవించే ఈదురుగాలులు గ్రీష్మతాపం వడగాలులు వలన పశువుల ఆరోగ్యం క్షీణిస్తుందని ఇది వాటి మరణాలకు దారితీయవచ్చునని పశుసంవర్ధక శాఖ సంచాలకులు టి. దామోదర్ నాయుడు సూచించారు. అప్పుడు పశువులను కాపాడడానికి పశుసంవర్ధక క్షేత్రస్థాయి సిబ్బంది సూచనలు పశుపోషకులు తూచా తప్పకుండా పాటిస్తే పశువుల్లో వృద్ధి రేట్ పెరిగి పశుసమృద్ధి జరుగుతుందని వాటి ఉత్పత్తి సామర్థ్యం సైతం రెట్టింపు అవుతుందని అన్నారు.

పశువుల యాజమాన్యం అనేది ఎలా ఉండాలి అనే అంశంపై పశుసంవర్ధక క్షేత్ర స్థాయి సిబ్బందికి మరియు పశుపోషకులకు అయన సూచనలు జారీ చేశారు. పశుపోషకులు క్షేత్ర స్థాయి సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఈ విషయంలో పశుసంవర్ధక క్షేత్ర స్థాయి సిబ్బంది ఎల్లవేళలా జారీ చేసే సూచనలు పాటించి మేలైన పశువుల యాజమాన్యం సాధించాలని ఆయన తెలిపారు. శువులకు పరిశుభ్రమైన నీటి తొట్టెలలో చల్లని తాజా అయిన మంచినీరు ఉదయం తెల్లవారుజామునే అందేవిధంగా జాగ్రత్తలు పాటించి పనిచేయాలని పశుపోషకులకు సూచించారు. సామూహిక నీటి తొట్టెలను ఏర్పాటు చేయాలి. ఈ అంశాన్ని పంచాయతీరాజ్ సిబ్బందికి తెలపాలన్నారు. ఎక్కువగా పశువులు సంచరించే ప్రదేశాలను గుర్తించి అక్కడ నీటి తొట్టెలు ప్రణాళిక ప్రకారం పెట్టాలన్నారు. పశువుల యాజమాన్యంలో పంచాయతీ గ్రామీణ నీటిపారుదల శాఖలు అనుసంధానంతో పని చేయాలన్నారు.నీటి తొట్టెల ఏర్పాటులో స్వచ్ఛంద సేవాసంస్థలు దాతల సహకారం తీసుకుంటే ఎక్కువ మేలు జరుగుతుందని చెప్పారు. శువులకు మేతను చిన్న చిన్న ముక్కలుగా చేసి అందించాలి. ఎండ తక్కువగా ఉన్నప్పుడు మేతను తినిపించు కోవాలి. పశువుల మేత యాజమాన్యం పాటించడం వలన పశువుల్లో జీర్ణశక్తి అభివృద్ధి జరిగి రోగనిరోధకం పశువులు సాధిస్తాయని అప్పుడు ఎక్కువ ఉత్పత్తులు పశువుల ద్వారా పొందవచ్చన్నారు. మేతలో ఖనిజాలు లవణాల మిశ్రమాలు ఎక్కువగా ఉండాలన్నారు. అంటే 30 నుండి 50 గ్రాములు ఉండేలా చూడాలన్నారు. పశువులను ఉదయం సాయంత్రం వేళల్లో మాత్రమే వదలాలన్నారు. పశువులు షెడ్డులకు వచ్చిన తదుపరి చల్లని వాతావరణంలో పరిశుభ్రమైన నీటిని పొందేలా చూడాలన్నారు. పశువుల షెడ్డులు తూర్పు పడమరల దిశగా నిర్మించాలి. గేదెల పాకల పైకప్పు అనేది తరుచూ నీటితో తడుపుతూ పశువులు అధిక ఉష్ణోగ్రతలకు లోను కాకుండా చూడాలి. సంకరజాతి పశువుల షెడ్డులలో తప్పనిసరిగా స్ప్రింకలేర్స్ ఫ్యాన్ లు అమర్చుకోవాలి. సూర్యోదయం ముందుగా మరియు సూర్యోదయం తదుపరి మాత్రమే పశువుల నుండి పాల సేకరణ జరపాలి. ఉష్ణోగ్రత అప్పుడు తక్కువగా ఉండడం వలన పశువులు ఎక్కువ ఒత్తిడికి లోనుకాకుండా పాలను ఎక్కువ ఇస్తాయని చెప్పారు. అధిక వేడి నుండి రక్షించుకొనుటకు షెడ్ల చుట్టూ గొనె సంచులను తడిపి అమర్చాలన్నారు. సంచులపై ఆరగా ఆరగా నీటిని చల్లాలన్నారు.

పశువుల రవాణా చల్లని వేళల్లో మాత్రమే జరపాలి. పశువులకు ప్రతీ 6 గంటలకు ఒకసారి త్రాగునీరు మేతను తప్పకుండా అందించాలి. పశువులు వేగంగా శ్వాస తీసుకోవడం నోటి నుండి చొంగ వేయడం ఆహారంపై ఆసక్తి కోల్పోవడం నిస్సత్తువుగా కనపడడం నీరు అధికంగా త్రాగడం వంటి లక్షణాలు కనిపిస్తే అధిక ఉష్ణోగ్రత ఒత్తిడి లక్షణాలుగా పరిగణించాలని పశుపోషకులకు అయన సూచించారు. ఇటువంటి లక్షణాలు కనపడిన వెంటనే పశువులను పోషకులు చల్లని నీటితో తడిపి తమ గ్రామం లోని పశువైద్యులను సంప్రదించాలన్నారు. సంచార పశుఆరోగ్య సేవల వాహనాలను అత్యవసర సమయంలో తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. వేసవిలో పశువుల యాజమాన్యంపై తీసుకునే జాగ్రత్తలను తప్పకుండా పశుసంవర్ధక శాఖ క్షేత్ర స్థాయి సిబ్బంది పశుపోషకులకు క్షేత్రస్థాయిలో పర్యటనలు జరిపి ప్రత్యేక పర్యవేక్షణ చేసి తెలపాలని ఈ సందర్భంగా నాయుడు కోరారు.

# అమ్మా నాన్నా.. ఒక్క క్షణం ఆగండి!



అమ్మ ఒడిలో హాయిగా నిద్రపోతున్న చిన్నారులకు అంతకు మించిన సురక్షిత చోటు ఈ ప్రపంచంలో లేదు! చేతుల్లో చెయ్యి వేసి నడక నేర్పించే నాన్నను తలదన్నే భరోసా కూడా ఎక్కడా ఉండదు! కానీ ఈ మధ్య కొన్ని దురదృష్టకర సంఘటనల్లో ముక్కుపచ్చలారని పిల్లలకు అమ్మానాన్నే మృత్యువులవుతున్నారు. అప్పటివరకు అమ్మతో పాటు ప్రశాంతంగా నిద్రపోతున్న పిల్లలు తెల్లారేసరికి మృత్యువు పాలవుతున్నారు. రాత్రంతా నాన్న భుజాలపై ఆటలాడుకున్న బుడతలు పొద్దున లేచేసరికి విగతజీవులవుతున్నారు. ఆర్థిక సమస్యలో.. వ్యక్తిగత కారణాలో.. పిల్లలను దూరంచేసి బతికున్న వాళ్లను సాధించాలనో .. ఏదో .. ఇంకేదో .. కారణం ఏదైనా పిల్లలు ఈ ప్రపంచంలో లేకుండా పోతున్నారు. అమ్మానాన్నల ప్రేమలో తడిసిముద్దవ్వాల్సిన ఆ చనిపోయిన పిల్లలకుమళ్లీ ప్రాణం వస్తే .. ఏం అడుగుతారు? "అమ్మా .. నేనంటే నీకు ఎంతో ఇష్టం కదా! నాకు చిన్న దెబ్బ తగిలితేనే నీ కళ్లల్లో నీళ్లు వచ్చేవి కదా! నాకు జ్వరం వస్తే .. రాత్రంతా మేల్కొని నా పక్కనే కూర్చొన్నావు. నేను కోలుకునేదాకా నువ్వు కడుపునిండా తిన్నదే లేదు. నాన్నా.. నడుస్తూ నడుస్తూ నేను నీళ్లల్లో జారి పడిపోతుంటే నువ్వు ఎంత కంగారు పడ్డావో నాకు బాగా గుర్తు. నీ దగ్గర డబ్బులు లేకపోయినా నాకు కొత్త బట్టలు కొనిచ్చావు. చెప్పులు కొనిచ్చావు. పుస్తకాలు, స్కూలు బ్యాగు ఒకటా రెండా .. నాకు కావల్సినవన్నీ తెచ్చిపెట్టావు. ఇంత ప్రేమ చూపించే మీకు మా గొంతు నులిమి చంపేయాలని ఎందుకు అనిపించింది? నీళ్లంటే మాకు భయమని తెలిసినా బావిలో ఎందుకు పడేశారు? నీళ్ల బకెట్లో మా తలలు ముంచి ఊపిరాడకుండా చేసినప్పుడు నీ కళ్లల్లో కన్నీ ళ్లు రాలేదా నాన్నా ..! మంచం మీద ఎగురుతూ ఎగురుతూ ఫ్యాను తగులుతుందేమో అని భయపడే అమ్మ .. ఆ ఫ్యానుకే మమ్మల్ని ఎలా ఉరివేశావు? గోరుముద్దలతో మా ఆకలి తీర్చే నువ్వు, అంతే ప్రేమగా విషం కలిపిన అన్నం ఎలా తినిపించావు?

అమ్మానాన్న మీకు ఏమైంది?: పిల్లలతో ఎంతో సంతోషంగా జీవించాలని కలలుగన్న మీరు ఉన్నట్లుండి మౌనంగా ఎందుకు మారిపోయారు! ప్రపంచం నిండా జనాలున్నా మీరెందుకు ఒంటరి అయ్యారు? సమస్యలు చుట్టుముడితే ప్రాణాలు తీసుకోవడమే పరిష్కారమని మీకెవరు చెప్పారు! మీరు లేకపోతే మేం బతకలేమని, మమ్మల్ని కూడా చంపేయాలని మీకు ఎందుకు అనిపించింది? అయితే అమ్మానాన్న .. ఒక్క క్షణం ఆగండి..

మా బతుకు మీరు ఇచ్చిందే కావచ్చు .. మా భవిష్యత్తు గురించి మీరు ఎన్నో కలలు కనొచ్చు. పరిస్థితులు సరిగ్గా లేవని, మమ్మల్ని ఇక 'బాగా' పెంచలేమని మీరు భయపడి ఉండొచ్చు. కానీ అమ్మానాన్న .. ఈ ప్రపంచం నిండా ఎన్నో సమస్యలున్నాయి. ధనిక, పేద తారతమ్యం, కుల, మతాల చిచ్చులు, యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు, కార్చిచ్చులు, వరదలు, కరువులతో ఎప్పుడూ ఎన్నో ఒడిదుడుకులు ప్రపంచాన్ని కుదిపేస్తున్నాయి. అయినా ప్రపంచం ఆగిపోదు .. అన్నింటినీ దిగమింగి ముందుకే నడుస్తుంది. మాకు ఈ ప్రపంచమే ఆదర్శం .. మేము అచ్చం ఈ ప్రపంచంలానే జీవించాలనుకుంటున్నాం. అందుకే ఓ అమ్మానాన్న.. ఒక్క క్షణం ఆలోచించండి. ప్రపంచాన్ని చూసి ధైర్యం తెచ్చుకోండి.

భవిష్యత్తు అంటే భయం వద్దు ..: భవిష్యత్తు అంటే బంగారు మయంగానే ఉండక్కర్లేదు. కోరినవన్నీ సాధించక్కర్లేదు. అందలాలు ఎక్కర్లేదు. ఒకరితో ఒకరం పోటీ పడకుండానే జీవించవచ్చు. చదివిన చదువుకు తగ్గ ఉద్యోగం దొరక్కపోయినా బతకవచ్చు. మోసపోయినా, నష్టం వచ్చినా జీవితం ఆగిపోదు. అనారోగ్యం వచ్చినా, ఆస్తులు కరిగిపోయినా దిగాలు వద్దు. ధైర్యంతో ఉండండి. మీరు బతకండి. మమ్మల్నీ బతికించండి. మా ఆనవాళ్లు ఈ ప్రపంచంలో లేకుండా చేయకండి. ఎన్ని ఆటుపోట్లు వచ్చినా తట్టుకున్న ప్రపంచం పిల్లలు లేకపోతే తట్టుకోలేదు. పిల్లలు లేని ప్రపంచం శ్మశానం కంటే భయంకరం. ప్రపంచానికి ఆ దుస్థితి తీసుకురాకండి. ఇప్పుడు మేం ఈ ప్రపంచంలో లేము..మా అమ్మానాన్న ఉన్నారో లేదో తెలియదు.. మా పరిస్థితి ఏ పిల్లలకూ తీసుకురావద్దని ప్రతి అమ్మానాన్నను కన్నీళ్లతో వేడుకుంటున్నాం. బతికితేనే కదా, జీవితానికి విలువ..."

విపరీతాలు.. విషాదాలు: ఆర్థిక సమస్యలతో, వివాహేతర సంబంధాలతో, అవమాన భారాలతో పిల్లలను కడతేర్చి తల్లిదండ్రులు ఆత్మహత్యలు చేసుకుంటున్న ఘటనలు అనేకం జరుగుతున్నాయి. ఈ మధ్య కాలంలో రోజుకొక ఉదంతం వెలుగుచూస్తోంది. నెలలు నిండని పసికూనల నుండి, యుక్తవయసు వచ్చిన పిల్లల వరకు ఈ ఘటనల్లో బాధితులుగా ఉన్నారు. జనవరి నెలలో మహారాష్ట్ర పూణెలో కుటుంబ కలహాలతో ఓ తల్లి 11, 13 ఏళ్ల పిల్లలను తీవ్రంగా కొట్టి చంపింది.

# రోడ్డు భద్రత పట్ల విద్యార్థులకు చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే అవగాహన






**- తల్లిదండ్రులు మేల్కొలపండి**
**- ప్రయాణ సమయంలో రోడ్డు నియమాలు పాటించండి**
**- మీ పిల్లలకు ఆదర్శంగా ఉండండి**
**- పిల్లలు వాహనాలు నడపవద్దు**
**- రహదారి నియమాలు పాటించేలా తల్లిదండ్రులకు లేఖలు రాయాలని విద్యార్థులను కోరిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ.**

**సూర్యాపేట, ఏప్రిల్ 15 (సూర్య సేన) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమం 3వ రోజున పట్టణ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో సిటీ టాలెంట్ హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ హాజరయ్యారు. రహదారి వినియోగంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నిమాలగురించి పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, రవాణా అధికారి జయప్రకాష్ రెడ్డి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలు తెలిపే కరపత్రాలు పోస్టర్లను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి, రోడ్లపై ప్రయాణ సమయంలో అప్రమత్తంగా ఉండాలి, రోడ్లపై నిర్లక్ష్యం జీవితాన్ని నాశనం చేస్తుందన్నారు. డ్రగ్స్ వినియోగం లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి, ఎవరైనా తప్పుడు మార్గాలు సూచించిన తప్పుడు పనులకు ప్రోత్సహించిన వాటిని ఉపాధ్యాయుల దృష్టికి తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. నిర్లక్ష్యం వల్ల సంభవించిన రోడ్డు ప్రమాదాలను గురించి వివరించారు. తల్లిదండ్రులతో పాటు వాహనాలపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలి, సీట్ బెల్ట్ పెట్టుకోవాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్లపై తల్లిదండ్రులు అజాగ్రత్త ఉండడం వల్ల చాలా మంది పిల్లలు రోడ్డు ప్రమాదాలకు గురయ్యారని తెలిపారు. రోడ్డు నియమాల గురించి రోడ్లపై పాటించాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులు ఇంట్లో తల్లిదండ్రులకు తెలియజేయాలని హెల్మెట్ వాడడం సిద్ధి బెల్ట్ ధరించడం గురించి వివరించాలని అన్నారు. హెల్మెట్ వినియోగించడం గురించి, సీట్ బెల్ట్ ధరించడం గురించి, మద్యం మత్తులో వాహనాలు నడపకూడదు అనే విషయం గురించి తల్లిదండ్రులకు లేఖల ద్వారా తెలియజేయాలని అన్నారు. ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరిస్తామని సీట్ బెల్ట్ పెట్టుకుంటామని మద్యం తాగి వాహనాలు నడపమని తల్లిదండ్రుల నుండి పిల్లలు ప్రామిస్ తీసుకోవాలని అన్నారు. మీపై తల్లిదండ్రులు ఎన్నో కలలు ఆశలు పెట్టుకుంటారని వీటిని నిజం చేయాల్సిన బాధ్యత పిల్లలపై ఉన్నదని అన్నారు. నిర్లక్ష్యంగా ఉంటే రహదారులపై ప్రమాదాల సంభవించి మృత్యువాత పడతారని గుర్తు చేశారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించి కరపత్రాలు అందించారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, కార్యక్రమానికి హాజరైన మీడియా ప్రతినిధులకు హెల్మెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ఎమ్మార్వో కృష్ణయ్య, విద్యా సంస్థల యాజమాన్యం, పోలీస్, ఆర్టీవో అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నేడు మండల స్థాయి సమావేశం

**- ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలపై విస్తృత అవగాహన**
**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**




**సూర్యాపేట, ఏప్రిల్ 15 (సూర్య సేన) :** ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 16 న నిర్వహించే మండల స్థాయి సమావేశములకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. వెబ్ ఎక్స్ ద్వారా జిల్లా ఎస్పీకె. నరసింహ ఆర్డిఓ, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎపిఓ, ఎపిఎమ్, ఎమ్ పి ఓ లతో మాట్లాడుతూ "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 16 న మండల స్థాయి కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని వాటిలో ప్రస్తుత మరియు రాబోయే ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలపై విస్తృత అవగాహన కల్పించడము పరిపాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడము స్థానిక సమస్యలను మరియు అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించడము అనగా, పారిశుధ్యం, పరిశుభ్రత ఫైల్ క్లియరెన్స్,అరైవ్-అలైవ్ థీమాటిక్ వీక్ లో భాగంగా కార్యక్రమంలో సమావేశమైన ప్రజలకు హెల్మెట్లు / సీట్ బెల్టులు ధరించడం, ట్రాఫిక్ నియమాలు మరియు రహదారి భద్రతా జాగ్రత్తలపై అవగాహన కల్పించడము, రోడ్డు భద్రతపై పౌరులతో ప్రతిజ్ఞ చేయించటం, మండల పరిధిలో గల ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చు పౌరులకు నో హెల్మెట్-నో ఎంట్రీ బోర్డులు విధిగా కార్యాలయంలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, హౌసింగ్ పిడి సిద్ధార్థ, డీఈఓ అశోక్, ముఖ్య ప్రణాళిక అధికారి కిషన్, డీఏఓ శ్రీధర్ రెడ్డి, సంక్షేమ అధికారులు దయానంద రాణి , నరసింహ, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పంట మార్పిడిలో భాగంగా కూరగాయలు సాగు చేయాలి




**సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 15 (సూర్య సేన) :** పంట మార్పిడిలో భాగంగా రైతులు కూరగాయల పంటలను సాగు చేసినట్లు అయితే అధిక ఆదాయం పొందవచ్చు అని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి తీగల నాగయ్య అన్నారు. సూర్యాపేట సంయుక్త కలెక్టర్ కార్యాలయంలో బుధవారం కూరగాయలు సాగు పైన ఉద్యాన వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయినా మాట్లాడుతూ. వరి, పత్తి, మొక్కజొన్న, పం టలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్, పండ్లు, కూరగాయలు, మునగ, పూలు, మల్బరీ, తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం మొదలైన మార్కెట్ డిమాండ్ ఉన్న వాటిని సాగు చేసేందుకు గాను పలువురిని ఎంపిక చేసి ఇటీవల కొండా లక్ష్మ ణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో రాష్ట్ర స్థాయిలో శిక్షణ ఇచ్చారని తెలిపారు. ఉద్యాన వలం టీర్లు కూరగాయలు, ఆయిల్ పామ్, మునగ, మల ?బరీ తదితర మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు లో తోటి రైతులకు స్వచ్ఛందంగా సహాయ, సహ కారాలు అందిస్తారన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు సద్వినియోగం చేసుకొని కూరగాయల సాగును ఎక్కువ విస్తరణం లో చేయాలన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త సి హేచ్ నరేష్ గౌడ్ మాట్లాడుతూ తక్కువ మొత్తాడులో ఎరువులు, పురుగు మందులు వాడాలని,

రైతులు నీటి, భూసార పరీక్షలు చేయించుకోవాలని, ప్రకృతి సేద్యం అవలంభించాలని సూచించారు. కార్యక్ర మంలో ప్రాంతీయ ఉద్యాన అధికారులు కే స్వాతి, పై అనిత, ప్రదీప్తి, ప్రమిత , ఉద్యాన విస్తరణ అధికారులు, రంగు ముత్యంరాజు, సుధాకర్ రెడ్డి, అనిల్, లింగారెడ్డి, ఇస్మాయిల్, రాము, ప్రభాకర్, రైతులు సౌనయ్య, శ్రీరాములు, హుసేన్ బాబురావు అప్పి రెడ్డి, మల్లయ్య పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు కూరగాయల విత్తనాలు పంపిణి చేశారు.

# ఓ మనిషి....

నవ్వే పువ్వు కావాలి
నవ్వితే కనపడేది అందం
నవ్విస్తే కనపడేది ఆనందం
నవ్వే పువ్వు నీవైతే
అదే భందం

నవ్వు సృష్టి మనకిచ్చిన
అపురూప వరం
నవ్వును రక్షిద్దాం
నవ్వుతో కలహాలను
కల్మషాలను కడిగేద్దాం

హైటెక్ యుగంలో
హాయి నిచ్చేది నవ్వు
నవ్వక పోతే బిపి
నవ్వితే హ్యాపీ

నవ్వితే రాలు నవరతనాలు
నవ్విస్తే రావు ఏకలహాలు
ఆందోళనలో ఉన్న మనసుకు
నవ్వు గొప్ప ఔషధం

నవ్వితే దొరికేది ప్రశాంతత
నవ్వక పోతే అశాంతి
నవ్విస్తే దొరికేది స్నేహం
నవ్వుల్లో బ్రతకాలి నిండుగ
నవ్విస్తూ ఎదగాలిమెండుగ

నవ్వుతూ నడవాలి ముందుకు
నవ్వుకుంటూ నీలో నీవే మెల్లగా

నవ్వించునలుగురు నిను మెచ్చగ

నవ్వించు నలుగురి ఆరోగ్యాన్ని
పెంచు పది మందితో స్నేహంగా
పలకరించి చూడు ఆనందమే
నీ చిరునామాగా మారు


కృతజ్ఞతలతో నిండిన
హృదయం నీదైతె
నీ పెదవుల పైనవ్వు
విరబూస్తుంది

కల్మషాలను కడగాలంటే
నిష్కల్మషమైన నవ్వు కావాలి
నవ్వుతో మౌనాన్ని చేధించి
మమత అనురాగాలను పెంచు

ప్రతి హృదయం సుగంధంలా
స్నేహ పరిమళం విరజిమ్మాలి

నవ్వు కేంద్రంగా నవలోకాన్ని
నిర్మించు
జీవన సహచర్యంలో నవ్వే
నీవైతె ఆత్మీయత అనురాగం
ఆర్థతకు అభిమానాలకు
నీవు చిరునామ కావాలి

లాఫ్ లవ్ లాంగ్లివ్
బికమ్ యువర్ లైఫ్
(Lough love
longlive
becomeYOUR LIFE)
నవ్వక పోవడం రోగం
నవ్వితే యోగం



నవ్వుదాం నవ్విద్దాం
నవ్వులను పంచుదాం

నవ్వుతో మౌనపు
ముళ్ళను తుంచుదాం
మమత అనురాగాలను
నిరంతరం పెంచుదాం
నవ్వుల విందుతో
సంతోష సంబరాల
సందడి హోరులో
ఆనందంతో ఆందోళన
రహిత సమాజ నిర్మాణ
యజ్ఞంలో తరిద్దాం

**నేదునూరి కనకయ్య**
**1)ఎ'బి'సి'లాఫింగ్ క్లబ్'**
**అత్తాపూర్డ యోగా సెంటర్**
**సలహాదారులు**
**2)అద్యక్షులు తెలంగాణ**
**ఎకనామిక్ ఫోరం**
**3)మాజీ ఎన్ ఎస్ ఎస్ అధికారి**

**హైదరాబాద్**
**9440245771**

# బాలుర గురుకుల పాఠశాల /కళాశాలను ఆకస్మికంగా తనిఖీ




**- జిల్లా కలెక్టర్ బి .చంద్ర శేఖర్**

**నల్గొండ / దేవరకొండ, ఏప్రిల్ 15 (సూర్య సేన) :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు, పరిశుభ్రత, ఆహార నాణ్యతపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్. బుధవారం దేవరకొండ మండలంలోని కొల్లి ముంతల పహాడ్ గ్రామంలో ఉన్న బీసీ బాలుర గురుకుల పాఠశాల /కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని ప్రతి గదిని పరిశీలిస్తూ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. తరగతి గదుల్లో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు సక్రమంగా పనిచేస్తూ విద్యార్థులకు తగిన వెలుతురు అందేలా చూడాలని కళాశాల ప్రిన్సిపాల్ కు సూచించారు. అలాగే డోర్లు, కిటికీలు బాగుండేలా చూసుకోవాలని మూత్రశాలలు (టాయిలెట్లు) పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. డైనింగ్ హాల్‌ను పరిశీలించిన ఆయన, భోజనశాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా తరచుగా శుభ్రపరచాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, మెనూ ప్రకారం భోజనం వడ్డించాలన్నారు.స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఆహార పదార్థాల నిల్వ, నాణ్యతపై ప్రశ్నలు అడిగి, సరైన విధంగా నిర్వహణ ఉండాలని తెలిపారు. వంటగదిలో తయారవుతున్న భోజనాన్ని పరిశీలించి, ముఖ్యంగా చికెన్ ఎప్పుడు తెచ్చారు, ఎలా వండుతున్నారు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు పట్టికను కూడా పరిశీలించి, వారి ఆరోగ్యం, వసతి పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ,బీసీ వెల్ఫేర్ ఆర్ సి ఓ స్వప్న ,దేవరకొండ తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి,గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సాగర్, ఎంపీడీవో పార్వతి, సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

# రైతుబంధు విడుదల చేయాలి: శేఖర్ రావు



**గరిడేపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 15 (సూర్య సేన) :** రాష్ట్ర ప్రభుత్వం రెండో పంటకు సంబంధించిన రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేయాలని, రెండు లక్షల రూపాయల రుణమాఫీ హామీని అమలు చేసి రైతులకు న్యాయం చేయాలని శేఖర్ రావు డిమాండ్ చేశారు.

సోమయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. రైతుబంధు ఆలస్యం కావడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్.కె. యాకూబ్, గీత కార్మిక సంఘం నాయకులు తుమ్మల సైదయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దోసపాటి భిక్షం, మాజీ సర్పంచ్ హేమగాని వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఒట్టికూటి అంజయ్య, వార్డు సభ్యులు మచ్చ గురువయ్య, పూలే ఎంకన్న తదితరులు పాల్గొన్నారు. అలాగే దొంతగాని లక్ష్మయ్య, జుట్టుకొండ వీరస్వామి, అంబటి భిక్షం, మాజీ ఎంపీటీసీ యానాల సుశీల, బి. శ్రీనివాస్, రాయిరాల శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

# దేవరకొండలో తెలంగాణ మోడల్ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు స్థల పరిశీలన



**- జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు బాలు నాయక్.**

**నల్గొండ /దేవరకొండ, ఏప్రిల్ 15 (సూర్య సేన) :** గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాల మెరుగుకు తెలంగాణ మోడల్ స్కూళ్లు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్. బి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలిసి దేవరకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి తెలంగాణ మోడల్ పబ్లిక్ స్కూల్ నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. ప్రీ-ప్రైమరీ నుండి 12వ తరగతి వరకు విద్యను అందించే విధంగా ఆధునిక సదుపాయాలతో తెలంగాణ మోడల్ స్కూల్ లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఉన్నత పాఠశాల లే-అవుట్ ప్రకారం తెలంగాణ మోడల్ స్కూల్ ఏర్పాటుకు స్థలం అనుకూలంగా ఉందని కలెక్టర్ అన్నారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని డైనింగ్ హాల్, కిచెన్, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, తరగతి గదులు,. మూత్రశాలలు (టాయిలెట్లు), బాత్రూములు, విశాలమైన ఆట



స్థలం వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కోసం బస్సుల సదుపాయం కల్పించబడుతుందని, నియోజకవర్గంలోని విద్యార్థులు ఈ సౌకర్యాలను వినియోగించుకోవచ్చని చెప్పారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, ఆర్డిఓ రమణారెడ్డి, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో పార్వతి, పాఠశాల ప్రిన్సిపల్ నరసింహారెడ్డి , అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు

# ధాన్యంకొనుగోళ్లు వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్




**నల్గొండ / నార్కట్పల్లి, ఏప్రిల్ 15 (సూర్య సేన) :** నార్కట్ పల్లి మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపాలని, లారీలను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎక్కడైనా మిల్లుల సామర్థ్యం సరిపోకపోతే అదనపు మిల్లులను ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయం



రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అధికారి సర్టిఫికెట్ ఇచ్చే వరకు లోడింగ్ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ వరి పంట పరిస్థితులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. తెగుళ్ల గురించి ప్రశ్నించగా, ఒక రైతు పంటపై పురుగుమందులు పిచికారీ చేసినప్పటికీ చివరి దశలో దోమ కాటు కారణంగా నష్టం వాటిల్లిందని వివరించారు. మరో రైతు నాలుగు ఎకరాలు కౌలు తీసుకుని, రెండు ఎకరాలు స్వంతంగా కలిపి మొత్తం ఆరు ఎకరాల్లో వరి సాగు చేశానని తెలిపారు. అనంతరం మండలంలోని జివ్విగూడెం గ్రామంలో ఉన్న శివ సాయి వినాయక రైస్ మిల్లును కలెక్టర్ తనిఖీ చేశారు. మిల్లులో ధాన్యం ,గన్నీ బ్యాగుల నిల్వ గదులు, బియ్యం నాణ్యతను పరిశీలించారు. ఇప్పటివరకు 10 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకున్నామని మిల్ యజమాని రవీందర్ రెడ్డి కలెక్టర్ కు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం వేగవంతంగా అన్ లోడ్ చేసుకోవాలని , ప్రతి దశలో పారదర్శకత పాటించాలని ఆదేశించారు. తహసిల్దార్ ఎల్. వెంకటేశ్వరరావు, పౌరసరఫరాల డీటీ దీపక్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్ , మిల్లుయజమాని రవీందర్ రెడ్డి, అనిత రవీందర్ రెడ్డి , రైతులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం...





**- రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలి**

**- శాసనసభ్యులు బాలు నాయక్, జిల్లా కలెక్టర్. బి చంద్రశేఖర్**

**నల్గొండ /దేవరకొండ, ఏప్రిల్ 15 (సూర్య సేన) :** రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్. బి చంద్రశేఖర్ చెప్పారు. బుధవారం ఆయన దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ తో కలిసి నల్గొండ జిల్లా, దేవరకొండ మండలం, కొండ భీమనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాల ప్రకారం ఉంటే తక్షణమే కొనుగోలు చేయాలని, ఎలాంటి ఆలస్యం చేయవద్దని తెలిపారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, నీడ, విశ్రాంతి సౌకర్యాలు, తేమ పరీక్షలు, గన్ని బ్యాగుల సరఫరా వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. మిల్లర్లతో సమన్వయం చేసుకొని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం అమ్ముకోవడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా రైతులు వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాంపంతి నాయక్, డి సి ఓ పత్య నాయక్, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో పార్వతి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు,రైతులు ఉన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు పరామర్శ

**గరిడేపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 15 (సూర్య సేన) :** గరిడేపల్లి మండల పరిధిలోని గారకుంట తండకు చెందిన బానోతు చిలకమ్మ గర్భకోశ శస్త్రచికిత్స చేయించుకోవడంతో, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోతు నీలాహేమ్లా నాయక్ బుధవారం ఆమెను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నిరుపేదలు, అభాగ్యులకు ఏ అవసరం వచ్చినా తమవంతు సహాయం అందిస్తామని తెలిపారు. అలాగే ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేందుకు ముందుండి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సందీప్ నాయక్, మాజీ ఎంపీటీసీ వెంకట్రాం నాయక్, మాజీ నీటి



సంఘం డైరెక్టర్ వెంకట్రాం నాయక్, బాలు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్ నాయక్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్ నాయక్, పులియా నాయక్, కాలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ క్లబ్ సభ్యుల వారసులకు పరిహారం అందజేత



**- పబ్లిక్ క్లబ్ గౌరవ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి**

**సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 15 (సూర్య సేన) :**

పబ్లిక్ క్లబ్ లో సభ్యత్వం ఉండి మరణించిన 19 మంది కుటుంబాల సభ్యుల వారసులకు ఒక్కొక్కరికి 25000 ల పరిహారాన్ని బుదవారం పబ్లిక్ క్లబ్ లో జరిగిన కార్యక్రమం లో గౌరవ కార్యదర్శి

కొప్పుల వేణరెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ సహాయ కార్యదర్శి బొల్లెద్దు దశరధ,కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు శనగాని రాంబాబు గౌడ్, గవ్వ కేశవ రెడ్డి, గవ్వ కృష్ణ రెడ్డి, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహిళలకు 50 శాతం సబ్‌కోటా కేటాయించాలి

**హుజూర్నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 15 (సూర్య సేన) :** మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు జనాభా ప్రాతిపదికగా 50 శాతం సబ్‌కోటా కేటాయించాలని బీసీ మహిళా నాయకురాలు చీకూరి లీలావతి డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు బీసీ మహిళలకు మద్దతుగా నిలవాలని కోరారు. అప్పుడే బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. బీసీ మహిళలు నారిశక్తిగా గళం విప్పి తమ హక్కుల సాధన కోసం పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందని పిలుపునిచ్చారు. ఇప్పుడే స్పందించకపోతే మహిళా రిజర్వేషన్లలో అగ్రవర్ణాల మహిళలకే అధిక ప్రాధాన్యం దక్కే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి బీసీ గళం పార్లమెంట్‌కు చేరాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా "ఒక పోరాటం" స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలిగా తాను బీసీ మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు.



# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తే సహించబోము, కేటీఆర్




**రంగారెడ్డి, ఏప్రిల్ 15 (సూర్య సేన) :** టిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు మహిళా రిజర్వేషన్లకు అనుకూలంగా ఉందని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు అన్నారు అసెంబ్లీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని తీర్మానం చేశామని గుర్తు చేశారు.

డీలిమిటేషన్ సాకుతో దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ ఆంధ్రప్రదేశ్ తమిళనాడు వంటి రాష్ట్రాల పార్లమెంటు సీట్లు కేటాయింపులు అన్యాయం చేస్తే సహించబోమని కెసిఆర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం లేవదీస్తామని అన్నారు.

# వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి

**గరిడేపల్లి ప్రతినిధి, ఏప్రిల్15 (సూర్యసేన) :** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వి. నరేష్ ప్రజలు వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. వడదెబ్బ లక్షణాలుగా శరీర ఉష్ణోగ్రత పెరగడం, తలనొప్పి, తల తిరగడం, వాంతులు, అధిక చెమటలు లేదా చెమటలు లేకపోవడం వంటి సమస్యలు కనిపిస్తాయని తెలిపారు. ఇలాంటి లక్షణాలు గమనించిన వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని సూచించారు. నివారణ చర్యలుగా ఎక్కువగా నీరు తాగాలని, నిమ్మరసం, మజ్జిగ వంటి ద్రవ పదార్థాలను తీసుకోవాలని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకుండా ఉండటం మంచిదని అన్నారు. అవసరమైతే బయట పనులను ఉదయం 12 గంటలలోపు లేదా సాయంత్రం 4 గంటల తర్వాత మాత్రమే పూర్తి చేసుకోవాలని సూచించారు. బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా గొడుగు, టోపీ లేదా రుమాలు ఉపయోగించాలని, పలుచని కాటన్ దుస్తులు ధరించడం మంచిదని చెప్పారు. గ్రామాల్లో ఆశా కార్యకర్తల వద్ద ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఎండలు తగ్గే వరకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.



# డిసెబులిటీ సెంటర్లో దివ్యాంగులకు సహాయక పరికరాలను అందజేసిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి..



**రంగారెడ్డి, ఏప్రిల్ 15 (సూర్య సేన) :** లింబస్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా దివ్యాంగులకు సహాయ పరికరాలనుసరూర్నగర్ లోఅందజేసి నా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి. వివిధ ఇండస్ట్రీస్ కంపెనీలలో దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఆయనతోనే సాధ్యమైంది దివ్యాంగులు స్వయంగా సమర్థవంతులుగా ఆత్మవిశ్వాసంతో జీవించాలి అని ఆయన దృష్టి కోణం సమాజంలో సానుకూల మార్పు తీసుకొస్తుంది అని ఇలాంటి గొప్ప సంకల్పంతో దేశాన్ని ముందుకు తీసుకెళుతున్న నరేంద్ర మోడీ గారి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఇంకా ఇట్టి కార్యక్రమంలో సరూర్నగర్ మాజీ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ కుమార్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే చిన్నారుల మేధస్సు పరిణితి...



**హుజూర్ నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 15 (సూర్య సేన) :** గర్భిణులు ,బాలింతలు పోషకాలు ఉన్న ఆహారం తీసుకుంటేనే చిన్నారుల ఎదుగుదల ఉంటుందని అంగన్ వాడి సూపర్ వైజర్ సోమమ్మ అన్నారు.

పట్టణంలోని 13 వ అంగన్ వాడి సెంటర్ లో బుధవారం పోషణపక్షం నిర్వహించారు. ఈ సందర్భంగా 0 వయసు నుంచి 3 సంవత్సరాల చిన్నారుల కు అందించే ఆహారం గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సెంటర్ టీచర్ మాలతి, ,తల్లులు, మహిళలు,ఆయా పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా బడంగ్ పేట బిజెపి అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి మృతి, పలువురి సంతాపం



**రంగారెడ్డి, ఏప్రిల్ 15 (సూర్య సేన) :** బిజెపిలో విషాద ఛాయలు అలుముకున్నాయి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఇంట్లో ఉరివేసుకున్నట్లు స్థానికులు తెలిపారు నెచ్చం ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తిగా మంచి పేరు సంపాదించుకున్న రామకృష్ణారెడ్డి మరణం ఒక్క బిజెపికి కాదు బడంగ్ పేట ప్రజలందరినీ విషాదంలో ముంచింది .నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ అధికారుల దృష్టికి తీసుకొస్తూ అవినీతిపై పోరాటం చేసి రూ.150 కోట్ల స్కామును వెలుగులోనికి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారు. వీరికి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు.అకస్మాత్తుగా జరిగిన ఈ పరిణామానికి పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# హర్మూజ్ బ్లాకేడ్‌తో భారత్‌పై తీవ్ర ప్రభావం!



**ముంబై, ఏప్రిల్, 15 (సూర్యసేన ప్రతినిధి):** హర్మూజ్ జలసంధిని అమెరికా సైన్యం దిగ్బంధించడంతో ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన నెలకొంది. సౌదీ అరేబియా సహా పలు దేశాలు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు రిక్వెస్ట్‌లు చేస్తున్నాయి. చైనా సహా ఇంకొన్ని దేశాలు ఈ నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబడుతున్నాయి. అదే సమయంలో.. ఈ బ్లాకేడ్ ప్రభావంతో ప్రపంచ ఇంధన మార్కెట్లు కుదేలవుతున్నాయి. ఈ పరిణామం భారత్‌పై కూడా తీవ్ర ప్రభావం చూపే చాన్స్ కనిపిస్తోంది. గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు ధర ప్రస్తుతం 99 డాలర్ల వద్ద ఉంది. హర్మూజ్ బ్లాకేడ్ కొనసాగితే అది 150 డాలర్ల వరకు పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత్ గల్ఫ్ దేశాలపై అధికంగా ఆధారపడుతుంది. చమురు ధరలు పెరగడం వల్ల దిగుమతి బిల్లులు పెరగడం, ద్రవ్యోల్బణం పెరగడం, వాణిజ్య లోటు పెరిగే అవకాశం లేకపోలేదు. పైగా జలసంధి ద్వారా రోజుకు 12 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురు సరఫరా జరుగుతుంది. ఈ మార్గం మూసుకుపోతే భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం తీవ్ర తరం కావొచ్చు. అలాగే పెరిగిన ఇంధన ధరలు నేరుగా రవాణా, విద్యుత్, ఆహార ధరలపై ప్రభావం చూపెట్టొచ్చు. హర్మూజ్ బ్లాకేడ్‌పై భారత్ ఇంకా స్పందించాల్సి ఉంది. భారత నౌకలకు హర్మూజ్ జలసంధి మార్గాన్ని ఇరాన్ మూసేసిందని ఒక ప్రచారం నడుస్తోంది. అయితే అది ఉత్తదేనని ఇరాన్ అంటోంది. న్యూఢిల్లీలో ఇరాన్ రాయబారి మొహమ్మద్ ఫతాలి ఎన్‌డీటీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "భారతదేశం మా స్నేహపూర్వక దేశం. హర్మూజ్ మార్గం భారత నౌకలకు తెరిచే ఉంటుంది. అమెరికా ఈ బ్లాకేడ్‌తో తప్పు లెక్కలు వేసింది. ఈ చర్య అంతర్జాతీయ చట్టాలను ధ్వంసం చేస్తుందని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తుంది" అని హెచ్చరించారు. మొత్తంగా, హోర్మూజ్ బ్లాకేడ్ భారత్‌కు ఇంధన భద్రతా సంక్షోభం తెచ్చే అవకాశం ఉన్నప్పటికీ.. ఇరాన్ ఇచ్చిన హామీ కొంత ఉపశమనం కలిగిస్తోంది. కానీ ధరల పెరుగుదల, సరఫరా అంతరాయం వంటి సమస్యలు భారత ఆర్థిక వ్యవస్థకు పెద్ద సవాలుగా మారే అవకాశం లేకపోలేదు.

# ఎల్ఐసీ బోనస్ షేర్ల జారీ...

**ముంబై, ఏప్రిల్, 15 (సూర్యసేన ప్రతినిధి):** 1:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను జారీ చేసేందుకు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) బోర్డు ఆమోదం తెలిపింది. 2025 డిసెంబరు 31 నాటికి ఎల్ఐసీ వద్ద ఉన్న రూ. 6,325 కోట్ల నిల్వలు, మిగులు నిధులతో ఈ బోనస్ ఇష్యూను పూర్తి చేయనున్నట్లు ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన సమాచారంలో ఎల్ఐసీ తెలిపింది. రికార్డు తేదీకి (ఇంకా నిర్ణయించలేదు) రూ. 10 ముఖవిలువ కలిగిన ఒక్కో ఈక్విటీ షేరు కలిగిన వాటాదార్లకు అదనంగా రూ. 10 ముఖవిలువ కలిగిన మరో ఈక్విటీ షేరును బోనస్‌గా జారీ చేస్తారు. ప్రస్తుతం ఎల్ఐసీలో ప్రభుత్వానికి 96.5 శాతం వాటా ఉంది. 2022 మేలో ఐపీఓ ద్వారా 3.5 శాతం వాటాను విక్రయించి దాదాపు రూ. 21,000 కోట్లను ప్రభుత్వం సమీకరించింది. ఈ బోనస్ షేర్ల ఇష్యూ వల్ల భవిష్యత్తులో ఎల్ఐసీలో ప్రభుత్వం మరింత వాటాను విక్రయించడానికి లేదా ఆఫర్ ఫర్ సేల్(ఓఎఫ్ఎస్)కు రావడానికి మార్గం సుగమం అవుతుంది. ఎల్ఐసీ ఓఎఫ్ఎస్‌కు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.





# ఫీల్డ్ అసిస్టెంట్ రవి ని వెంటనే తొలగించాలి...



– చివ్వెంల ఎంపీడీవో కి వినతి పత్రం

**సూర్యాపేట / చివ్వెంల, ఏప్రిల్ 15 (సూర్య సేన) :** చివ్వెంల మండల కేంద్రంలో ఎంపీడీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది చివ్వెంల మండలం బండమీది చందుపట్ల గ్రామం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రవిని 2024 సంవత్సరంలో సస్పెండ్ చేశారు మరలా ఈ సంవత్సరం అతన్ని నియమిస్తున్నామని చెబుతున్నారు అది ఎలా సాధ్యమని అతను అనేక అక్రమాలకు అవినీతికి పాల్పడ్డట్టు జిల్లా విచారణ అధికారులు తేల్చి చెప్పి అతని ఫీల్డ్ అసిస్టెంట్గా తొలగించడం జరిగింది గడిచిన మూడు సంవత్సరాలు పని దినాలు చేయకుండా వారం రోజుల నుండి నేనే ఫీల్డ్ అసిస్టెంట్ ని నేను చెప్పిందే వేదం అన్నట్టు ప్రవర్తిస్తున్నారు కావున ఫీల్డ్ అసిస్టెంట్ను తక్షణమే వీధుల నుండి తొలగించాలని గ్రామ ప్రజల కోరుకుంటున్నాము లేనియెడల వందలాది మందితో కలెక్టరేట్ కార్యాలయంలో ధర్నా నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాషీపంగు సునీల్, నల్లగొండ లింగయ్య, వీరబోయిన వెంకన్న, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీలో గల మీసేవ కేంద్రంపై ఏసీబీ సోదాలు...



**సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 15 (సూర్య సేన) :** సూర్యాపేట మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని మీసేవ కేంద్రంపై ఏసీబీ అధికారులు అక్రమ వసూళ్లు చేస్తున్నారానే ఫిర్యాదుతో బుధవారం మెరుపు దాడులు నిర్వహించారు. మీసేవ కేంద్రంలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు, పలు అనుమానాస్పద లావాదేవీలపై సిబ్బందిని విచారించారు. ప్రభుత్వ నిర్ణయించిన రేట్లను మాత్రమే తీసుకోవాలి, భూభారతి, రేషన్ కార్డ్, క్యాస్ట్, ఇన్కమ్, బర్త్, రెసిడెన్స్ సర్టిఫికెట్స్ లతో పాటు ప్రభుత్వ సేవలకు ఎవరైనా అదనపు డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీకి ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


# 10 నెలల గరిష్ఠానికి రిటైల్ ద్రవ్యోల్బణం



**ముంబై, ఏప్రిల్, 15 (సూర్యసేన ప్రతినిధి):** దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం క్రమంగా పెరుగుతోంది. మార్చి నెలలో 10 నెలల గరిష్ఠాన్ని తాకింది. విడుదల చేసిన గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ (మోస్పి) గణాంకాల ప్రకారం, వినియోగదారుల ధరల సూచీ ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం మార్చిలో 3.40 శాతానికి పెరిగింది. ఇది ఫిబ్రవరిలో నమోదైన 3.21 శాతం కంటే అధికం. ఆహార పదార్థాల ధరలు పెరగడం వల్లనే రిటైల్ ద్రవ్యోల్బణం పుంజుకుంది.

ముఖ్యంగా టమోటాలు, క్యాలీఫ్లవర్, ఆభరణాల ధరలు ఎక్కువ ప్రభావం చేశాయి. వరుస నెలల్లో ద్రవ్యోల్బణం పెరుగుతున్నప్పటికీ ఆర్‌బీఐ 2–6 శాతం పరిధిలోనే ఉంది. సమీక్షించిన నెలలో ఆహార ద్రవ్యోల్బణం 3.87 శాతానికి చేరుకుంది. అంతకుముందు ఫిబ్రవరిలో ఇది 3.47 శాతంగా నమోదైంది. గ్రామీణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం 3.63 శాతం, పట్టణ ప్రాంతాల్లో 3.11 శాతంగా ద్రవ్యోల్బణం నమోదైంది. తెలంగాణలో అత్యధికంగా 5.94 శాతం ద్రవ్యోల్బణం నమోదు కాగా, ఆ తర్వాతి స్థానాల్లో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ఉన్నాయి.

# ఉజ్జీవన్ ఎస్ఎఫ్‌బీ దరఖాస్తును వెనక్కి పంపిన ఆర్‌బీఐ




**ముంబై, ఏప్రిల్, 15 (సూర్యసేన ప్రతినిధి):** ప్రముఖ ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (ఎస్ఎఫ్‌బీ) యూనివర్సల్ బ్యాంకుగా మారేందుకు ఇచ్చిన దరఖాస్తును భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) వెనక్కి పంపింది. అయితే, ఇది దరఖాస్తును రద్దు చేయడం కాదు, అన్ని రకాల బ్యాంకింగ్ సేవలు అందించే పూర్తి స్థాయి బ్యాంకుగా మారేందుకు అవసరమైన స్థాయిలో సిద్ధంగా లేనందున దరఖాస్తును తిరిగివ్వడం. బ్యాంకు తన లోన్ బుక్‌ను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని ఆర్‌బీఐ పేర్కొంది. లోన్ పోర్ట్‌ఫోలియోను అన్ని విభాగాలకు విస్తరించిన తర్వాత దరఖాస్తును పరిగణలోకి తీసుకుంటామని సూచించింది. ప్రస్తుతం ఉజ్జీవన్ ఎస్ఎఫ్‌బీ ఇచ్చే రుణాలు ఇంకా పూర్తిగా అన్ని విభాగాల్లో లేవు. ఇప్పటికీ ఎక్కువ లోన్స్ ఒకే రకంగా ఉన్నాయి. ముఖ్యంగా అన్‌సెక్యూర్డ్ లోన్స్ వాటా అధికంగా ఉంది. యూనివర్సల్ బ్యాంక్ కావాలంటే, గృహ, వ్యాపార రుణాలు వంటి సెక్యూర్డ్ లోన్లు ఇంకా మెరుగుపడాలి. ప్రస్తుతం బ్యాంకు సెక్యూర్డ్ లోన్లు 43 శాతం నుంచి 49 శాతానికి పెరిగాయి.

# మార్కెట్లలో మళ్లీ యుద్ధ వణుకు......!

**ముంబై, ఏప్రిల్, 15 (సూర్యసేన ప్రతినిధి):** అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు విఫలం కావడం మార్కెట్లను మళ్లీ బెంబేలెత్తించాయి. భారత్ సహా యుఎస్ మార్కెట్లు భారీ నష్టాలను చవి చూశాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 1600 పాయింట్ల మేర పతనమయ్యింది.

# మళ్లీ ఎగబాకిన పసిడి ధరలు.. కిలో వెండిపై రూ.5 వేలు పెరుగుదల

**ముంబై, ఏప్రిల్, 15 (సూర్యసేన ప్రతినిధి):** నిన్న కాస్త తగ్గుముఖం పట్టిన బంగారం ధరలు, ఇవాళ బులియన్ మార్కెట్‌లో మళ్లీ పుంజుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావంతో హైదరాబాద్‌లో పసిడి, వెండి ధరలు భారీగా పెరిగాయి. ఈ మేరకు 24 క్యారెట్ల స్వచ్ఛమైన మేలిమి బంగారం 10 గ్రాములపై రూ. 1,470 పెరిగి రూ. 1,53,930కు చేరింది. అదేవిధంగా ఆభరణాల్లో ఉపయోగించే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 1,350 ఎగబాకి రూ. 1,41,100 వద్ద ట్రేడ్ అవుతోంది. మరోవైపు కేజీ వెండిపై ఒకేసారి రూ. 5,000 పెరగడంతో కిలో వెండి ధర రూ. 2,65,000కు చేరుకుంది. తెలుగు రాష్ట్రాల్లోని వివిధ నగరాల్లో స్థానిక పన్నులు, రవాణా ఖర్చుల ఆధారంగా ఈ ధరల్లో స్వల్ప మార్పులు ఉండవచ్చు. పండుగలు, పెళ్లిళ్ల సీజన్ కావడంతో ఈ మేరకు 24 క్యారెట్ల స్వచ్ఛమైన మేలిమి బంగారం 10 గ్రాములపై రూ. 1,470 పెరిగి రూ. 1,53,930కు చేరింది. అదేవిధంగా ఆభరణాల్లో ఉపయోగించే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 1,350 ఎగబాకి రూ. 1,41,100 వద్ద ట్రేడ్ అవుతోంది.రానున్న రోజుల్లో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.





సూర్యసేన
గురువారం, ఏప్రిల్ 16, 2026

## కమెడియన్ నుంచి హీరోగా సత్య కొత్త అవతారం



టాలీవుడ్‌లో తనదైన కామెడీ టైమింగ్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సత్య ఇప్పుడు హీరోగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం మోస్ట్ డిమాండబుల్ కమెడియన్‌గా కొనసాగుతున్న ఆయన, 'జెట్లీ' అనే చిత్రంతో కథానాయకుడిగా మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఇప్పటికే వివాహ భోజనంబు సినిమాతో హీరోగా తన సత్తా చాటిన సత్య, ఈసారి మరింత వినోదం, థ్రిల్ మిక్స్‌తో 'జెట్లీ'గా రాబోతున్నారు. ఈ చిత్రాన్ని రితేష్ రానా దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు.

'మత్తు వదలరా' సినిమాతో సక్సెస్‌ఫుల్ కాంబినేషన్‌గా నిలిచిన వీరిద్దరూ మళ్లీ చేతులు కలపడంతో ఈ సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా 'సత్య ఈజ్ నాట్ జెట్లీ' అనే పాటను విడుదల చేశారు. ఈ పాటలో సత్య తన డ్యాన్సింగ్ స్కిల్స్‌తో అందర్నీ ఆశ్చర్యపరిచారు. ఇన్నాళ్లు కామెడీతో నవ్వించిన ఆయన, ఇప్పుడు గ్రేస్‌ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్‌తో కొత్త కోణాన్ని చూపించారు. తాను కేవలం కమెడియన్ మాత్రమే కాదు, మంచి డాన్సర్ కూడా అని నిరూపించారు.ఈ పాటను కాల భైరవ స్వరపరచగా, సాయి సోమయాజులు చమత్కారమైన సాహిత్యం అందించారు. శ్రావణ భార్గవి ఎనర్జిటిక్ వాయిస్‌తో పాటకు మరింత హైలైట్ తీసుకొచ్చారు. సత్య అన్‌ప్రెడిక్టబుల్ పర్సనాలిటీని ప్రతిబింబించేలా ఈ పాట లిరిక్స్ ప్రత్యేకంగా నిలిచాయి. ఈ సినిమాలో మిస్ యూనివర్స్ ఇండియా టైటిల్ విన్నర్ రియా సింఘా హీరోయిన్‌గా టాలీవుడ్‌కు పరిచయం అవుతున్నారు. సత్యతో కలిసి ఆమె చేసిన డ్యాన్స్ మూమెంట్స్, గ్లామర్ ఈ పాటలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కొరియోగ్రాఫర్ విజయ్ పోలాకి కంపోజ్ చేసిన స్టెప్పులు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఇక ఈ సినిమాలో వెన్నెల కిషోర్, అజయ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

మైత్రి మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాతలు చిరంజీవి (చెర్రీ), హేమలత పెద్దామల్లు భారీ స్థాయిలో ఈ ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లు, గ్లింప్స్ , ఈ తాజా సాంగ్ సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. కామెడీతో పాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కలగలిపిన ఎంటర్‌టైనర్‌గా 'జెట్లీ' ప్రేక్షకుల ముందుకు రానుందని మేకర్స్ హింట్ ఇస్తున్నారు. త్వరలో ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నట్లు సమాచారం.మొత్తం మీద, సత్య హీరోగా మరోసారి తనను తాను నిరూపించుకునే కీలక ప్రాజెక్ట్‌గా 'జెట్లీ' నిలవనుందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## 'భూత్ బంగ్లా' రిలీజ్ వాయిదా




బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ నటిస్తున్న హారర్ కామెడీ చిత్రం 'భూత్ బంగ్లా' విడుదలకు సిద్ధమవుతోంది. ప్రముఖ దర్శకుడు ప్రియదర్శన్ తెరకెక్కించిన ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది.మొదటగా ఈ సినిమాను ఏప్రిల్ 10న విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. అయితే కొన్ని కారణాల వల్ల రిలీజ్ డేట్‌ను వాయిదా వేసి ఏప్రిల్ 17కు మార్చారు. అయినప్పటికీ సినిమాపై ఉన్న క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుని అభిమానులకు ప్రత్యేక సర్ప్రైజ్ ఇవ్వాలని నిర్ణయించారు. ఏప్రిల్ 16 రాత్రి 9 గంటల నుంచే స్పెషల్ షోలను ప్రదర్శించనున్నట్లు సమాచారం. ఇప్పటికే 'భూత్ బంగ్లా' సెన్సార్ ప్రక్రియ పూర్తి చేసుకుని U/A సర్టిఫికేట్ పొందింది. సెన్సార్ బోర్డు నుంచి క్లియర్ అయిన ఈ సినిమా నిడివి 2 గంటల 55 నిమిషాలుగా ఉంది. సాధారణంగా హారర్ సినిమాలకు ఈ స్థాయి నిడివి ఎక్కువగా అనిపించినా, ఇందులో కామెడీ అంశాలు బలంగా ఉండటంతో ప్రేక్షకులకు బోర్ అనిపించదని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. హారర్, కామెడీ మిశ్రమంతో రూపొందిన ఈ చిత్రం ప్రియదర్శన్ స్టైల్‌లో వినోదాన్ని పంచేలా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. అక్షయ్ కుమార్ కామెడీ టైమింగ్, భయానక సన్నివేశాలు కలిసి ఈ సినిమాను ప్రత్యేకంగా నిలబెట్టనున్నాయి. 'భూత్ బంగ్లా' విడుదల వాయిదా పడినప్పటికీ, స్పెషల్ షోలతో ముందుగానే ప్రేక్షకుల ముందుకు రావడం సినిమాపై ఉన్న అంచనాలను మరింత పెంచుతోంది. రిలీజ్ తర్వాత ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి. కాగా, కొన్నాళ్లుగా బాలీవుడ్‌లో సరైన విజయాలు రాకపోవడంతో ఇప్పుడు ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి.

## ధనుష్‌తో మళ్లీ నటించాలని ఉంది అంటూ సంయుక్త మీనన్



సౌత్ సినీ ఇండస్ట్రీలో ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్లలో ఒకరిగా ఎదిగిన సంయుక్త మీనన్, తన నటనతో పాటు పాత్రల ఎంపికలోనూ ప్రత్యేకత చూపిస్తూ వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. కేవలం గ్లామర్ పాత్రలకు మాత్రమే పరిమితం కాకుండా, కథా బలమున్న సినిమాలను ఎంచుకుంటూ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. మలయాళ సినిమా పాప్‌కార్న్ ద్వారా 2016లో సినీ ప్రయాణం ప్రారంభించిన సంయుక్త, అతి తక్కువ సమయంలోనే తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. టాలీవుడ్‌లో ఆమె ఎంట్రీ భీమ్లా నాయక్ సినిమాతో జరిగింది. ఇందులో పవన్ కళ్యాణ్ సరసన నటించి మంచి గుర్తింపు సంపాదించారు. అనంతరం బింబిసార, సార్, విరూపాక్ష వంటి వరుస హిట్ చిత్రాలతో సంయుక్త స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. ఈ సినిమాల విజయాల తర్వాత ఆమెను టాలీవుడ్‌లో 'లక్కీ బ్యూటీ'గా పిలవడం ప్రారంభమైంది. వైవిధ్యమైన పాత్రలను ఎంచుకోవడమే ఆమె సక్సెస్ రహస్యం అని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో, ధనుష్‌తో కలిసి పని చేసిన అనుభవాన్ని సంయుక్త గుర్తు చేసుకున్నారు. సార్ చిత్రంలో ఆయన సరసన నటించిన ఆమె, ధనుష్‌ను ప్రశంసలతో ముంచెత్తారు. ధనుష్‌తో పనిచేయడం నాకు ఒక గొప్ప పాఠం లాంటిది. ఆయన సెట్లో చాలా తక్కువగా మాట్లాడతారు. కానీ కెమెరా ముందుకు వచ్చేసరికి తన పూర్తి శక్తిని చూపిస్తారు. ఒక స్క్రిప్ట్‌ను ఆయన ఎంచుకుంటే అందులో తప్పకుండా ప్రత్యేకత ఉంటుంది అని ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా, భవిష్యత్తులో మళ్లీ ధనుష్‌తో కలిసి నటించాలని తన కోరికను వ్యక్తం చేశారు. తాను మళ్లీ స్క్రీన్ షేర్ చేయాలనుకునే నటుల జాబితాలో ధనుష్ ఎప్పుడూ ముందువరుసలో ఉంటారని స్పష్టం చేశారు. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన సార్ (తమిళంలో 'వాతి') చిత్రం 2023లో విడుదలై ఘనవిజయం సాధించింది. ఈ సినిమాలో సంయుక్త 'మీనాక్షి' అనే బోటనీ లెక్చరర్ పాత్రలో ఒదిగిపోయి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విద్యా వ్యవస్థలో ఉన్న అసమానతలను ప్రతిబింబిస్తూ, పేద విద్యార్థుల కోసం పోరాడే జూనియర్ లెక్చరర్ కథగా ఈ చిత్రం మంచి స్పందన పొందింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఈ చిత్రం తెలుగు, తమిళ భాషల్లో విడుదలై ?100 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. జీవీ ప్రకాష్ కుమార్ అందించిన సంగీతం కూడా సినిమాకు పెద్ద ప్లస్ అయింది. ముఖ్యంగా 'మాస్టారు మాస్టారు' పాట భారీ హిట్‌గా నిలిచింది.


## మగవాళ్లకు ఒక రూల్.. ఆడవాళ్లకు ఒక రూలా?"



ప్రముఖ సినీ నటుడు మంచు మోహన్ బాబు తనయగా కాకుండా, నటిగా, నిర్మాతగా తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న మంచు లక్ష్మి ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఇటీవల 'ఆదిపర్వం', 'దక్ష' చిత్రాలతో అలరించిన ఆమె, మార్చి చివరి వారంలో 'లేచింది మహిళా లోకం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె, మన సమాజం మహిళలను చూసే దృక్పథంపై నిప్పులు చెరిగారు. సమాజం మహిళలను జడ్జ్ చేసే విధానాన్ని లక్ష్మి తప్పుబట్టారు. "మగవాళ్లు ఏదైనా బోల్డ్ నిర్ణయాలు తీసుకుంటే అది గొప్ప అని ప్రశంసిస్తారు. అదే ఆడవాళ్లు చేస్తే మాత్రం రకరకాలుగా మాట్లాడుకుంటారు. 'మేము చేస్తే సంసారం.. మీరు చేస్తే ఆ వ్యవహారం' అనే విధంగా ఉంటుంది. ఆ సామెతను నా నోటితో పూర్తిగా చెప్పను కానీ, మీకు అర్థమైందని అనుకుంటున్నాను" అని ఆమె చమత్కరిస్తూనే గట్టి కౌంటర్ ఇచ్చారు.

ఆడవాళ్లు ఇలాగే ఉండాలి, ఇలాగే ప్రవర్తించాలి అని రూల్స్ రాసింది ఎవరని ఆమె ప్రశ్నించారు.

## 'రామాయణ'లో కాజల్ అగర్వాల్ పాత్రపై అందరిలో ఆసక్తి




టాలీవుడ్‌లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలుగొందిన కాజల్ అగర్వాల్, వివాహం అనంతరం సినిమాల ఎంపికలో మార్పులు చేస్తూ, ఇప్పుడు మరింత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లలో భాగమవుతున్నారు. ఇటీవల భగవంత్ కేసరి, కన్నప్ప వంటి చిత్రాల్లో నటించిన ఆమె, ఇప్పుడు భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత భారీ ప్రాజెక్ట్‌గా రూపొం దుతున్న రామాయణ సినిమాలో భాగమవుతున్నట్లు ప్రకటించారు. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కిస్తు న్నారు. పురాణ గాథ ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో కనిపించనున్నారు. గత కొంతకాలం గా ఆమె రావణాసురుడి భార్య మండోదరి పాత్రలో నటిస్తున్నారని వస్తున్న వార్తలను తాజాగా ఆమె స్వయంగా ధృవీకరించారు. రీసెంట్‌గా సోషల్ మీడియా వేదికగా కాజల్ అగర్వాల్ 'రామాయణం' గ్లింప్స్‌ను షేర్ చేస్తూ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. "ప్రతి తరం శ్రీరాముడి పేరుతోనే పెరిగింది. ఇప్పుడు యావత్ ప్రపంచం మర్యాద పురుషోత్తముడైన ఆ రాముడిని దర్శించుకోనుంది. ఇలాంటి గొప్ప సినిమాలో భాగమవడం నాకు గర్వంగా ఉంది" అంటూ ఆమె రాసుకొచ్చారు. ఈ సినిమాలో స్టార్ క్యాస్టింగ్ కూడా ప్రేక్షకుల్లో భారీ అంచనాలు పెంచుతోంది. రణబీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్నారు. అలాగే సన్నీ డియోల్ హనుమంతుడి పాత్రలో, యష్ రావణాసురుడిగా కనిపించనున్నారు. ఈ భారీ చిత్రాన్ని నిర్మాత నమిత్ మల్హోత్రా అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ముఖ్యంగా విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌కు మంచి స్పందన లభించింది. 'రామాయణం' చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. మొదటి భాగాన్ని ఈ ఏడాది దీపావళి సందర్భంగా విడుదల చేయనుండగా, రెండో భాగాన్ని వచ్చే ఏడాది దీపావళికి ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

E-PAPER
visit us @ http://e-paper.sooryasena.com



www.sooryasena.com

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **PALVAI JANAIAH,** PRINTED AT **R K ART PRINTERS,** H.NO. 1-9-277/23/B, VIDYANAGAR, NALLAKUNTA, HYDERABAD-500044, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 2-1-115/3/16/1, MAMILLAGADDA, SURYAPET-508213,NALGONDA DISTRICT, TELANGANA STATE. **EDITOR : PALVAI JANAIAH,**
**RNI. No: TELTEL/2023/85598,** CELL: 9951241048, EMAIL : srptsurya@gmail.com